PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 91 | 17 శుక్రవారం జూలై 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256



## తెలంగాణలో ఆషాఢ బోనాల సందడి

### ప్రజలకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు

**హైదరాబాద్,జూలై16(ప్రజా సీమ)**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల మహోత్సవాలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. రాష్ట్ర సాంస్కృతిక వైభవానికి, ఆధ్యాత్మిక విశ్వాసానికి అద్దం పట్టే ఈ వేడుకల ప్రారంభం సందర్భంగా నగర ప్రజలకు, భక్తులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బోనాల పండుగ సామాజిక ఐక్యతకు ప్రతీక అని కొనియాడిన ఆయన.. భక్తుల నమ్మకాలకు, సంప్రదాయాలకు భంగం కలగకుండా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది రూ.20 కోట్ల నిధులను కేటాయించిందని గుర్తుచేశారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఈ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని 'ఎక్స్' వేదికగా ఆకాంక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. త్సవాల నిర్వహణలో భాగంగా దేవాలయాల పరిసరాల్లో పారిశుద్ధ్యం, నిరంతర తాగునీటి సరఫరా, నిరంతరాయ విద్యుత్, వైద్య సేవలతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, కట్టుదిట్టమైన భద్రత, అగ్నిమాపక సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని వేలాది ఆలయాల్లో భక్తుల రద్దీని తట్టుకునేందుకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

## పట్టాలెక్కనున్న తొట్టతొలి హైడ్రోజన్ రైలు...




**న్యూఢిల్లీ,జూలై16(ప్రజా సీమ)**

దేశంలో తొట్టతొలి హైడ్రోజన్ రైలు పట్టాలెక్కనున్నది. హర్యానాలోని జింద్ నుంచి ఆ రైలు ప్రారంభంకానున్నది. ప్రధాని మోదీ నేడు ఆ కొత్త రైలుకు పచ్చజెండా ఊపనున్నారు. హైడ్రోజన్ రైలు భారతీయ రైల్వే చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖించనున్నది. జింద్ నుంచి సోనిపట్ మధ్య ఆ రైలు నడవనున్నది. ఈ రెండు స్టేషన్ల మధ్య 89 కిలోమీటర్ల దూరం ఉంది. ఈ రైలులో మొత్తం 10 కోచ్‌లు ఉంటాయి. గరిష్టంగా 75 కిలోమీటర్ల వేగంతో వెళ్తుంది. చెన్నైలోని ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీలో దీన్ని డిజైన్ చేశారు. ఫ్యూయల్ సెల్ డీపీఆర్ఎస్ విధానంలో రైలు నడవనున్నది. 1200 కిలోవాట్ల ప్రొపల్షన్ సిస్టమ్ ఆ రైలుకు ఉంటుంది. 2025లో జింద్-సోనిపట మధ్య ట్రయల్స్ విజయవంతంగా నిర్వహించారు. మే 22వ తేదీన 10 కోచ్‌ల హైడ్రోజన్ రైలు కోసం రైల్వే బోర్డు అనుమతి ఇచ్చింది. హైడ్రోజన్ ట్రైన్ నెంబర్ 74010 జింద్ రైల్వే స్టేషన్ నుంచి ఉదయం 7.40 నిమిషాలకు బయలుదేరుతుంది.



## గొల్లప్రోలు, మూలపేట ఘటనలపై పవన్ సీరియస్

- సమగ్ర దర్యాప్తు జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకోండి
- కాకినాడ జిల్లా పోలీసులకు డిప్యూటి సిఎం పవన్ ఆదేశం

**అమరావతి,జూలై16(ప్రజా సీమ)**

కాకినాడ జిల్లాలోని గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలం మూలపేట ప్రాంతాల్లో జరిగిన ఘటనలపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

...మిగతా 2 లో...



## మమతా బెనర్జీకి వరుస షాక్‌లు

- టిఎంసికి, రాజ్యసభకు రుక్మిణి మల్లిక్ రాజీనామా
- ఛైర్మన్ రాధకృష్ణకు రాజీనామా అందచేత

**కోల్‌కతా,జూలై16(ప్రజా సీమ):**

తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీకి వరుస షాక్‌లు తగులూతనే ఉన్నాయి.

...మిగతా 2 లో...



## భవిష్యత్తులో వీజీఎఫ్ విప్లవం

- పీపీపీ ప్రాజెక్టులతోనే వేగంగా అభివృద్ధి
- పతీ ప్రభుత్వ శాఖకూ ఓ ఫైనాన్షియల్ ప్లాన్
- నిరర్ధకంగా ఉన్న ప్రభుత్వ ఆస్తుల సద్వినియోగం
- మెడికల్ కాలేజీల నిర్మాణంలో పీపీపీ విధానంపై కేంద్రం ప్రశంసలు
- పీపీపీ-వీజీఎఫ్ పాలసీ 1.0 మార్గదర్శకాలు త్వరలో విడుదల
- పీపీపీ ప్రాజెక్టులు, పీపీపీ విధానంపై సీఎం చంద్రబాబు సమీక్ష


**అమరావతి, జూలై 16(ప్రజా సీమ)**

భవిష్యత్తులో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌తో కూడిన ప్రాజెక్టులే కీలకంగా మారనున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గతంలో ఆర్ధిక సంస్కరణలు, ప్రస్తుతం మౌలిక సదుపాయాల విప్లవం దేశంలో నడుస్తోందని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతోనే వివిధ రంగాల్లో ప్రాజెక్టులు చేపట్టి వేగంగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని సీఎం అన్నారు. రాష్ట్రంలో పీపీపీ కింద చేపట్టిన ప్రాజెక్టులు, ప్రభుత్వం చేస్తున్న వ్యయం తదితర అంశాలపై గురువారం ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం పోర్టులు, షిప్ యార్డులు, ఎయిర్ పోర్టులు, పర్యాటక ప్రాజెక్టులు సహా మొత్తం 260 ప్రాజెక్టులను పీపీపీ కింద చేపట్టినట్టు ఆర్ధిక శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పరిశ్రమలు, మౌలికసదుపాయాలు, పురపాలక, టూరిజం, వైద్య కళాశాలలు, రహదారులు, సౌర విద్యుత్ లాంటి రంగాల్లో రూ.1,23,229 కోట్ల విలువైన ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.

...మిగతా 2 లో...

## బలప్రదర్శనగా జగన్ పరామర్శలు

విశాఖ మత్స్యకారుల పరామర్శలోనూ అదే తంతు జగన్ తీరుపై మండిపడ్డ హోంమత్రి అనిత



**విజయనగరం,జూలై16(ప్రజా సీమ)**

బాధితులను పరామర్శించడానికి వచ్చిన ప్రతిసారి జగన్ రెడ్డి బలప్రదర్శన చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత దుయ్యబట్టారు. విశాఖపట్నం మత్స్యకారుల విషయాన్ని జగన్ అండ్ కో రాజకీయం చేయడానికి ప్రయత్నించి విఫలమైందని అనిత విమర్శించారు. వైసీపీ హయాంలో ఒక్క మత్స్యకారుడిని కూడా పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పలాస ఘటనలో తప్పు ఎవరూ చేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ ఘటనను కూడా తాము సీరియస్‌గా తీసుకున్నామని స్పష్టం చేశారు. గొడ్డలి పార్టీ నీచపు రాజకీయాలు చేస్తోందని ధ్వజమెత్తారు. గురువారం విజయనగరంలో హోం మంత్రి అనిత పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

...మిగతా 2 లో...



## 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు

- ఎంపిలకు కొత్త మార్గదర్శకాలు జారీ

**న్యూఢిల్లీ,జూలై16(ప్రజా సీమ)**

ఈ నెల 20 నుంచి ఆగస్టు 17 వరకు అత్యంత ప్రాధాన్యంతో జరగనున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో లోక్‌సభ సచివాలయం ఎంపీల కోసం సరికొత్త మార్గదర్శకాలను జారీ చేస్తూ అధికారిక బులిటెన్ విడుదల చేసింది.

## ఆక్వా రైతుల సబ్సిడీకి తిలోదకాలు ఇచ్చిన జగన్ ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరం

- ఆక్వా, నాన్ ఆక్వా ప్రాంతంగా విడదీసింది జగన్ ప్రభుత్వమే
- కూటమి ప్రభుత్వం రాగానే అందరికీ విద్యుత్ సబ్సిడీ పునరుద్ధరించాం



**అమరావతి. జులై 16 (ప్రజా సీమ)**

ఆక్వా రైతుల విద్యుత్ సబ్సిడీ విధానాన్ని నిర్వీర్యం చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇప్పుడు ఆక్వా రైతుల గురించి మాట్లాడటం ఆశ్చర్యకరమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు.

...మిగతా 2 లో..

## పవన్ కళ్యాణ్‌కు గవర్నర్ నజీర్ పరామర్శ

- ఆరోగ్యం, ఆపరేషన్‌పై గవర్నర్ ఆరా రావాలని ఆకాంక్ష



**హైదరాబాద్,జులై16(ప్రజా సీమ):**

కుడి భుజానికి శస్త్రచికిత్స అనంతరం హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ మర్యాదపూర్వకంగా పరామర్శించారు. పవన్ కల్యాణ్ నివాసానికి వెళ్లిన గవర్నర్.. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్యులు సూచించిన జాగ్రత్తలను తప్పకుండా పాటించాలని సూచించారు. త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. పరామర్శ అనంతరం గవర్నర్, పవన్ కల్యాణ్ నివాసంలోని లైబ్రరీని కూడా సందర్శించారు. అక్కడ రచయితలు, పరిశోధకులు, విశ్లేషకులు, ప్రజా విధాన రూపకర్తలు రచించిన పలు విలువైన పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్ అభ్యర్ధన మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఒక పుస్తకంపై తన ఆటోగ్రాఫ్ కూడా చేశారు.

...మిగతా 2 లో..

ప్రజాసీమ

# భవిష్యత్తులో వీజీఎఫ్ విప్లవం

మొదటిపేజీ తరువాయి

దీనిపై స్పందించిన సీఎం అన్ని పీపీపీ ప్రాజెక్టులనూ సస్టెయినబుల్ మోడల్‌లో అభివృద్ధి చేయాలని... ప్రతీ ప్రాజెక్టు వద్దా ఆర్ధిక కార్యకలాపాలకు అవకాశం ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. వివిధ ప్రాజెక్టులకు కేంద్రం ఇచ్చే అర్బన్ ఛాలెంజ్ ఫండ్ లాంటి వాటిని కూడా సమర్ధంగా వినియోగించుకోవాలని అన్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను సమర్ధంగా నడిపేందుకు అవసరమైన మెకానిజమ్ సిద్ధం చేయాలని సూచించారు. కోస్టల్ టూరిజం ప్రాజెక్టుల్లో స్థానిక మత్స్యకారులను కూడా భాగస్వాములను చేసి వారికి ప్రయోజనాలు కలిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 21 ప్రధాన దేవాలయాల వద్ద పబ్లిక్ టచ్ పాయింట్ల వద్ద మెరుగైన మౌలిక సదుపాయాలు, ఆర్ధిక కార్యకలాపాలకు అవకాశాలు కల్పించాలన్నారు. విజయవాడ, తిరుపతిలోని వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు రూ.178 కోట్ల వీజీఎఫ్‌ను కేంద్రం ఇస్తోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మెడికల్ కాలేజీలకు రూ.1,468 కోట్ల వీజీఎఫ్ రానుందని.. ఈ ప్రాజెక్టులు చేపట్టిన విధానంపై కేంద్ర ఆర్ధిక వ్యవహారాల విభాగం ప్రశంసించిందని అధికారులు తెలిపారు. వచ్చే కేబినెట్‌కు నూతన విధానంఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం-వీజీఎఫ్ పాలసీ 1.0 ను వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చకు పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీనికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు విడుదల చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వేర్వేరు విధానాలను కూడా అధ్యయనం చేయాల్సిందిగా సూచించారు. 2047 స్వర్ణాంధ్ర లక్ష్యాల మేరకు ప్రతీ ఏటా పీపీపీ కింద రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అధికారులు అంచనా వేశారు. రాష్ట్రంలోని విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లలో పెద్దఎత్తున మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కింద వీటిని చేపట్టాల్సి రావొచ్చని సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం స్వర్ణాంధ్ర విజన్ మైక్రో, మ్యాక్రో లక్ష్యాలకు అనుగుణంగా ప్రాజెక్టులు చేపట్టాలని అన్నారు. ఎప్పటికప్పుడు లోటుపాట్లను సరిదిద్దుకుంటూ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. భవిష్యత్తులో పరిశ్రమలకు సరఫరా చేసే నీటి ద్వారా జలవనరుల శాఖకు ఆదాయం వస్తుందని... సాగునీటి సంఘాలు కూడా ఈ ప్రక్రియలో కీలకంగా ఉంటాయన్నారు. ప్రతీ ప్రభుత్వ శాఖ ఫైనాన్షియల్ ప్లాన్ ను తయారు చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికల ద్వారా ఆదాయ మార్గాలను నిర్దేశించుకోవాలన్నారు. ప్రభుత్వ శాఖలు పెట్టుబడిదారుల నుంచి విశ్వాసాన్ని కలిగించేలా పీపీపీ ప్రాజెక్టులను చేపట్టాలని సీఎం సూచించారు. ఏ రంగమైనా ఏపీకి ఫస్ట్ మూవర్ అడ్వాంటేజి రావాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ఆస్తుల సద్వినియోగంప్రభుత్వం వద్ద నిరర్ధకంగా ఉన్న ఆస్తులను అవకాశాలుగా మలచుకోవాలని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని అన్ని బస్టాండ్ల వద్ద ప్రభుత్వానికి ఉన్న భూములను వాణిజ్య పరంగా వినియోగించుకునే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పంప్డ్ స్టోరేజీ, సౌరవిద్యుత్ ప్రాజెక్టులు కూడా పీపీపీ కింద చేపట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గనులు, నెడ్ క్యాప్, పర్యాటకం, లాజిస్టిక్స్ రంగాల్లో భారీగా ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉందని సీఎం అన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ హాస్టళ్లలో ఉన్న విద్యార్ధుల సంఖ్యను రెట్టింపు చేసేందుకు ఆలోచన చేస్తున్నామని.. పట్టణ ప్రాంతాల్లో రహదారులకు సమీపంలోనే మినీ టౌన్‌షిప్‌లా రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు. బలహీన వర్గాలకు చెందిన విద్యార్ధులను నైపుణ్యం ఉన్న మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. ఐఐటీ, ఐఐఎం లాంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లోనూ చదివేలా వీరిని తీర్చి దిద్దాలని అన్నారు. ఈ సమీక్షకు ఆర్ధిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆ శాఖ ఉన్నతాధికారులు పీయూష్ కుమార్, వి.వినయ్ చంద్, రోనాల్డ్ రోస్, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, ఐఅండ్ ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు తదితరులు హాజరయ్యారు.

# పట్టాలెక్కనున్న తొట్టతొలి హైడ్రోజన్ రైలు...

మొదటిపేజీ తరువాయి

ఆ తర్వాత సోనిపేట్‌కు 9.40 నిమిషాలకు చేరుకుంటుంది. ఫ్యూయల్ సెల్స్ ఆధారంగా హైడ్రోజన్ రైలు విద్యుత్తను ఉత్పత్తి చేస్తుంది. హైడ్రోజన్, ఆక్సిజన్ మధ్య రియాక్షన్‌తో విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. ఆనోడ్‌పై హైడ్రోజన్, క్యాథోడ్‌పై ఆక్సిజన్ రియాక్ట్ అవుతుంది. ఆనోడ్‌లో హైడ్రోజన్ కణాలు.. ప్రోటాన్లు, ఎలక్ట్రాన్లుగా విభజన అవుతాయి. ప్లాటినం ఉత్ప్రేరకం ఆధారంగా ప్రోటాన్లతో ఆక్సిజన్ కలిసి వాటర్‌గా మారుతుంది. ఈ విధానంలో రైలు ఇంజిన్ నడుస్తుంది. హైడ్రోజన్ రైళ్లను 2018లో తొలిసారి జర్మనీలో ప్రవేశపెట్టారు. ఫ్రెంచ్ కంపెనీ ఆల్‌స్టామ్ వీటిని డెవలప్ చేశాయి. ఈ రైలు కోసం జింద్‌లో హైడ్రోజన్ జనరేషన్, రీఫ్యూయలింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశారు. కంప్రెస్డ్ హైడ్రోజన్ గ్యాస్‌ను నిల్వ చేసేందుకు పెట్రోలియం శాఖ లైసెన్సు జారీ చేసింది. మొత్తం 12 స్టేషన్లలో రైలు ఆగుతుంది. జింద్ సిటీ, పాండు పిండర, లలిత్ ఖేరా, భంబేవా, ఇషాపూర్ ఖేరి, బూటానా, ఖంద్రాయి, గోహనా, రబ్రా, లాత్, మోహనా హర్యానా, భర్వాస్ని స్టేషన్లలో ఆ రైలు ఆగనున్నది. శిలాజ ఇంధనాల తరహాలో హైడ్రోజన్ మూడు రెట్ల శక్తిని ఉత్పత్తి చేస్తుంది. అయితే ప్రస్తుతం ఈ విశ్వంలో హైడ్రోజన్ ఎక్కువ స్థాయిలో లభిస్తుంది. దీన్ని ఇంధనంగా వాడితే, అది కేవలం నీటి ఆవిరిని, వేడిని మాత్రమే బై ప్రోడక్ట్స్‌గా రిలీజ్ చేస్తుందని చెబుతున్నారు. దీని వల్ల పర్యావరణం పరిశుభ్రంగా ఉంటుందని భావిస్తున్నారు.

# ఆక్వా రైతుల సబ్సిడీకి తిలోదకాలు ఇచ్చిన జగన్ ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరం

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఓ నోట్ ను విడుదల చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలోనే ఆక్వా ప్రాంతాన్ని ఆక్వా, నాన్ ఆక్వా జోన్‌లుగా విభజించి వేలాది మంది రైతులను విద్యుత్ సబ్సిడీకి దూరం చేశారని మంత్రి పేర్కొన్నారు. జగన్ రెడ్డి తీసుకొచ్చిన ఈ విధానంతోనే ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ విధానాన్ని సరిదిద్దుతూ అర్హులైన ఆక్వా రైతులందరికీ విద్యుత్ సబ్సిడీ అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించి ప్రతి అర్హులైన రైతన్నలకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం వ్యవసాయ రైతులతో పాటు ఆక్వా రైతులు, చేనేత కార్మికులు, స్వర్ణకారులు, నాయి బ్రాహ్మణులకు కూడా విద్యుత్ సబ్సిడీలు అందిస్తోందని మంత్రి గొట్టిపాటి వివరించారు. వివిధ వర్గాల జీవనోపాధికి అండగా నిలిచేలా విద్యుత్ రాయితీలను కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో విద్యుత్ రంగంతో పాటు ఆక్వా రంగం, ఇతర కీలక వ్యవస్థలను వైఎస్సార్సీపీ ప్రభుత్వం దెబ్బతీసిందని మంత్రి ఆరోపించారు. ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారం చేస్తూ జగన్ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి చేపడుతున్న యాత్రలు, పర్యటనలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాకుండా రాజకీయ స్వలాభం కోసమేనని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన స్పష్టం చేశారు

# పవన్ కళ్యాణ్‌కు గవర్నర్ నజీర్ పరామర్శ

మొదటిపేజీ తరువాయి

ఈ ఆత్మీయ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో సాగింది. తన ఆరోగ్యాన్ని తెలుసుకునేందుకు స్వయంగా నివాసానికి వచ్చి పరామర్శించిన గవర్నర్‌కు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గవర్నర్ చూపిన ఆప్యాయత, శుభాకాంక్షలు తనకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇద్దరూ కొద్దిసేపు పలు సమకాలీన అంశాలపై కూడా అభిప్రాయాలు పంచుకున్నట్లు సమాచారం.



# గొల్లప్రోలు, మూలపేట ఘటనలపై పవన్ సీరియస్

మొదటిపేజీ తరువాయి

మద్యం మత్తులో, క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు కుటుంబాలను ఛిన్నాభిన్నం చేయడమే కాకుండా, సంబంధిత వ్యక్తుల భవిష్యత్తును కూడా అంధకారంలోకి నెడతాయని పేర్కొన్నారు. గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలం మూలపేట ప్రాంతాల్లో చోటుచేసుకున్న సంఘటనలే ఇందుకు నిదర్శనమని చెప్పుకొచ్చారు. ఈ రెండు ఘటనలపై కాకినాడ జిల్లా పోలీసులు సమగ్ర దర్యాప్తు నిర్వహించి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సున్నితమైన ప్రాంతాలు గుర్తించి అవగాహన సదస్సులు నిర్వహించాలని పవన్ కల్యాణ్ సూచించారు.కాగా, కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం మూలపేటలో ఓ వ్యక్తితో కొంతమంది యువకులకు గొడవ జరిగింది. ఈ ఘటనలో పెదపూడి మండలం రామేశ్వరానికి చెందిన రాకేశ్ (25) అనే యువకుడు మృతిచెందాడు. తన అమ్మమ్మ వేమగిరి రమణమ్మ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బుధవారం మూలపేటకు రాకేశ్ వచ్చాడు. ఈ సందర్భంగా రాకేశ్ చెల్లి గ్రామంలోని ఓ దుకాణం వద్దకు వెళ్లగా, స్థానికంగా ఉన్న ఐదుగురు యువకులు ఆమెతో అసభ్యంగా ప్రవర్తిస్తూ వేధించారు. ఈ క్రమంలో తన అన్న రాకేశ్.. ఐదుగురు యువకులను మందలించాడు. వీరిలో వంశీ అనే యువకుడు కోపంతో రాకేశ్‌ను చాకుతో పొడవడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. గొల్లప్రోలు నగర పంచాయతీ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ సంధ్య భర్త లింగం అర్జునుడు, తన స్నేహితులతో కలిసి దారపల్లి వాటర్ ఫాల్స్‌కు వెళ్లాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన స్థానికుడు బచ్చల మారుతి పవన్ కల్యాణ్ అనే వ్యక్తితో అర్జునుడికి ఓ విషయంలో గొడవ జరిగింది. ఈక్రమంలో మాటామాటా పెరిగి తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలోనే అర్జునుడి కడుపులో బచ్చల మారుతి పవన్ కల్యాణ్ బలంగా పొడిచాడు. కత్తిపోట్లకు గురైన అర్జునుడిని పిఠాపురంలోని కార్తికేయ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అర్జునుడు ఆస్పత్రిలోనే మృతిచెందాడు. ఈ రెండు ఘటనలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. పోలీసులు సమగ్ర దర్యాప్తు జరపాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు.

# బలప్రదర్శనగా జగన్ పరామర్శలు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. బోటు గల్లంతైన వెంటనే ప్రభుత్వం స్పందించి నేవీ అధికారులకు సమాచారం అందజేసిందని తెలిపారు. వెంటనే 72 గంటల పాటు గాలింపు చర్యలు చేపట్టామని వివరించారు. జగన్ హయాంలో పోలీసులను వాడుకున్నారే తప్పా వారి సంక్షేమాన్ని ఎందుకు పట్టించుకోలేదని అనిత ప్రశ్నించారు. ఎన్‌డీఏ ప్రభుత్వం పోలీసుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేశారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు పెండింగ్‌లోని పరిహారం చెల్లిస్తామని మాటిచ్చారు. జిందాల్ పరిశ్రమకు సంబంధించి రైతులకు కూడా పరిహార చెక్కులను వెంటనే చెల్లిస్తామని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

# విచారణ ఎదుర్కొంటున్న వారికి పదోన్నతులు నిలిపివేయాలి

కరీంనగర్ రూరల్ జూలై 16(ప్రజా సీమ)

శాతవాహన విశ్వవిద్యాలయంలో విజిలెన్స్ విచారణ ఎదుర్కొంటున్న అవినీతి, అక్రమాలకు పాల్పడిన అధికారులకు అడ్మినిస్ట్రేటివ్ బాధ్యతలు, పదోన్నతులు, ఇంక్రిమెంట్లు నిలిపివేయాలని సామాజిక కార్యకర్తలు కోట శ్యామ్ కుమార్, బెల్లపు కరుణాకర్ రిజిస్ట్రార్ ప్రొ. సతీష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌కు సమర్పించిన వినతిపత్రాల ప్రతులు, పత్రికల్లో ప్రచురితమైన వార్తా కథనాలను కూడా జత చేశారు. గతంలో మాజీ ఉపకులపతి, మాజీ రిజిస్ట్రార్‌తో పాటు పలువురు అధికారులపై అవినీతి, అక్రమాలకు సంబంధించి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందగా, ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించి తుది నివేదికను స్వీకరించినట్లు తెలిపారు. ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకునే వరకు విచారణ ఎదుర్కొంటున్న వారికి ఎలాంటి పదోన్నతులు, పరిపాలనా బాధ్యతలు, ఇంక్రిమెంట్లు ఇవ్వకూడదని కోరారు. ఒకవేళ అలాంటి నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్ పరిణామాలకు విశ్వవిద్యాలయ యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. కోట శ్యాం కుమార్. బెల్లపు కర్ణాకర్




# మమతా బెనర్జీకి వరుస షాక్‌లు

మొదటిపేజీ తరువాయి

ఆ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీ రుక్మిణి మల్లిక్ (కోయెల్ మల్లిక్) షాక్ ఇచ్చారు. టీఎంసీకి, రాజ్యసభ సభ్యత్వానికి రుక్మిణి మల్లిక్ గురువారం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌కు ఆమె సమర్పించారు. దీంతో రాజ్యసభ నుంచి వైదొలిగిన నాలుగో టీఎంసీ ఎంపీగా రుక్మిణి నిలిచారు. ఇప్పటికే ఆ పార్టీ నుంచి సుఖేందు శేఖర్ రాయ్, ప్రకాశ్ చిక్ బరైక్, సుష్మితా దేబ్ తమతమ రాజ్యసభ ఎంపీ పదవులకు రాజీనామా చేశారు. ఈ ఏడాది ఆరంభంలోనే రాజ్యసభకు రుక్మిణి మల్లిక్ ఎన్నికయ్యారు. టీఎంసీ 2026 ఫిబ్రవరి 27న రాజ్యసభ ఎన్నికలకు ఆమె అభ్యర్థిత్వాన్ని ప్రకటించింది. దీంతో ఏకగ్రీవంగా ఎన్నికై ఏప్రిల్ 6న రాజ్యసభ ఎంపీగా రుక్మిణి ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికైన వెంటనే టీఎంసీ, మమతా బెనర్జీకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. బెంగాల్ ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం ఎంతో గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది ఓ కొత్త ప్రయాణానికి ఆరంభమని, ఉత్తమంగా పని చేసేందుకు ప్రయత్నిస్తానని రుక్మిణి చెప్పుకొచ్చారు. అయితే ఎంపీగా ఎన్నికై నాలుగు నెలలు గడవక ముందే తన పదవికి ఆమె రాజీనామా చేయడం సంచలనంగా మారింది. కాగా, రుక్మిణి మల్లిక్ రాజీనామాపై టీఎంసీ, మమతా బెనర్జీ ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటనా చేయలేదు. రుక్మిణి మల్లిక్.. కోయెల్ మల్లిక్ పేరుతో బెంగాలీ చిత్ర పరిశ్రమలో అగ్రశ్రేణి నటి. టాలీ-క్వీన్‌గా ప్రసిద్ధి చెందిన రుక్మిణి రెండు దశాబ్దాలకు పైగా నటించి మంచి పేరు తెచ్చుకున్నారు. 'నాటర్ గురు', 'శుభోదృష్టి', 'మోన్ మానే నా', 'ప్రేమేర్ కహానీ', '100? లవ్', 'రంగబాజ్' వంటి వరుస హిట్ చిత్రాల్లో ఆమె నటించి మెప్పించారు. రుక్మిణి నటనకు గానూ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ బంగ్లా, రెండు బీఎఫ్‌జేఏ అవార్డులు, ఆనందలోక్ పురస్కార్ వంటి అనేక గౌరవాలను అందుకున్నారు. 2023లో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఆమెకు మహానాయక్ సమ్మాన్‌ను కూడా ప్రదానం చేసింది. అనంతరం టీఎంసీ పార్టీ ఆమెను రాజ్యసభకు నామినేట్ చేసింది.



# 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు

మొదటిపేజీ తరువాయి

ముఖ్యంగా సభలో ప్రజాప్రతినిధుల వ్యక్తిగత గోప్యతను కాపాడటంతో పాటు పార్లమెంటు అంతర్గత భద్రతను మరింత బలోపేతం చేయడంపై ఈసారి ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా.. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆధునిక ఎలక్ట్రానిక్ పరికరాలపై సచివాలయం పూర్తిస్థాయి ఆంక్షలు విధించింది. సభా రికార్డులకు భిన్నంగా రహస్యంగా చిత్రాలు తీయడం, వీడియోలు రికార్డ్ చేయడం వంటి అనధికారిక చర్యలకు ఆస్కారం లేకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. డిజిటల్ భద్రతా ప్రమాణాల దృష్ట్యా సభలోకి ప్రవేశించే ప్రతి ఒక్కరూ ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. నూతన ఆదేశాల ప్రకారం.. సభలోకి స్మార్ట్ వాచీలు, స్మార్ట్ కళ్లద్దాలు, పెన్ కెమెరాల వంటి ఎలాంటి నిఘా ఆధారిత గ్యా÷-జడెట్లనూ అనుమతించరు. కేవలం సాంకేతిక ఆంక్షలకే పరిమితం కాకుండా పార్లమెంట్ ప్రాంగణంలో ప్రజాస్వామ్య యుతమైన గౌరవాన్ని కాపాడేందుకు మరికొన్ని కఠిన నిబంధనలనూ ఈ బులిటెన్‌లో చేర్చారు. పార్లమెంట్ ఆవరణలో ధర్నాలు, రాజకీయ నిరసనలు చేపట్టడంపై పూర్తి నిషేధం విధించారు. అలాగే సభా సమయాన్ని, వాతావరణాన్ని దెబ్బతీసేలా ప్లకార్డులు ప్రదర్శించడం, ఆయుధాలు తీసుకురావడం వంటి చర్యలను పూర్తిగా నిరాకరించారు. వీటితో పాటు పార్లమెంటు పరిధిలో ఎలాంటి మతపరమైన కార్యక్రమాలు లేదా పూజలు నిర్వహించకూడదని స్పష్టం చేస్తూ, సభా మర్యాదలను, శాంతిభద్రతలను కాపాడేందుకు ఎంపీలందరూ సహకరించాలని లోక్‌సభ సచివాలయం ఈ విస్తృతమైన మార్గదర్శకాల ద్వారా కోరింది.

ప్రజాసీమ

# సంపాదకీయం

## దేశంలో డీ లిమిటేషన్ రాజకీయాలు !

మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ సర్కార్ దృష్టి అంతా ఇప్పుడు డీలిమిటేషన్‌పై ఉంది. ఈనెల 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. దీంతో ఈసారి ఎలాగైనా గండం గట్టెక్కేందుకు అవసర మైన వ్యూహాలతో సిద్ధం అవుతోంది. ఆయా రాష్ట్రాల్లోని రాజకీయాలను తనకు అనుకూలంగా మార్చుకుని ముందుకు సాగబోతున్నట్లు తాజా పరిస్థితులు చెప్పకనే చెబుతున్నాయి. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరని ఈ సమావేశాలు బహుశా నిరూపించనున్నాయి. వర్షాకాల పార్లమెంట్ సమావేశాలకు ముందు దేశ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన రాజ్యాంగ 131వ సవరణ బిల్లు మళ్లీ చర్చకు రావచ్చన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ బిల్లును ఆమోదించాలంటే లోక్‌సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం. ఇటీవల మారుతున్న రాజకీయ సమీకరణాలు ఎన్డీఏ ప్రభుత్వానికి ఈ లక్ష్యాన్ని చేరుకునే అవకాశాలను మరింత పెంచుతున్నాయనే చర్చ సాగుతోంది. గతంలో ఈ బిల్లుకు తగిన మద్దతు లభించక పోవడంతో అది ఆమోదం పొందలేదు. అయితే ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్‌లో చోటుచేసుకున్న పరిణామాలు, శివసేనలో జరిగిన మార్పులు, అలాగే శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వర్గం నుంచి వస్తున్న సంకేతాలు ఎన్డీఏకు అనుకూలంగా మారుతున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా సుప్రియా సూలే చేసిన వ్యాఖ్యలు ఈ అంశంపై కొత్త చర్చకు దారితీశాయి. డీలిమిటేషన్ విషయంలో అన్ని రాష్ట్రాలకు సమాన న్యాయం జరిగేలా లోక్‌సభ సీట్లను 50 శాతం వరకు పెంచితే తమ పార్టీ సానుకూలంగా ఆలోచించే అవకాశముందని సుప్రియా సూలే వ్యాఖ్యానించడం ప్రాధాన్యం సంతరిం చుకుంది. గతంలో ఇదే అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా సీట్ల పెంపుపై చర్చించేందుకు సిద్ధమని పేర్కొనడం ఇప్పుడు మరోసారి ప్రస్తావనకు వస్తోంది. ఇటీవల ఎన్సీపి అధినేత శరద్ పవార్‌ను మహారాష్ట్ర డిప్యూటి సిఎం ఏక్‌నాథ్ షిండే కలుసుకుని చర్చించారు. బయటకు సాదాసీదా భేటీ అయినా రేపటి పార్లమెంట్ సమావేశాల్లో మద్దతకు సంబంధించిన వ్యవహారం సాగిందనే అంటున్నారు. ఇప్పటి రాజకీయ పరిస్థితుల్లో ఎన్డీఏకు ఇప్పటికే ఉన్న బలానికి అదనంగా తిరుగుబాటు చేసిన తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు, శివసేన నుంచి మారిన సభ్యులు, శరద్ పవార్ వర్గానికి చెందిన ఎంపీలు మద్దతు ఇస్తే సంఖ్య గణనీయంగా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అయితే మూడింట రెండు వంతుల మెజారిటీ సాధించడంలో డీఎంకే వైఖరి అత్యంత కీలకంగా మారింది. డీఎంకేకు చెందిన ఎంపీలు మద్దతు ఇస్తే ప్రభుత్వం లక్ష్యానికి మరింత చేరువ అవుతుందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. రాజ్యాంగ 131వ సవరణ బిల్లు ద్వారా 2011 జనాభా లెక్కల ఆధారంగా లోక్‌సభ స్థానాల పునర్విభజన, సీట్ల సంఖ్య పెంపు, అలాగే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలుకు సంబంధించిన అంశాలు వేగవంతం చేయాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. అందుకే ఈ బిల్లుకు కేంద్రం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. అయితే, ప్రతిపక్ష పార్టీలు ఈ అంశంపై ఇంకా పూర్తి స్థాయిలో తమ వైఖరిని వెల్లడించలేదు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే అవకాశాలపై గతంలో వ్యక్తమైన ఆందోళనలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అన్ని పార్టీలను ఒప్పించే ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తర్వాత డీలిమిటేషన్ బిల్లుపై ఎలాంటి చర్చ జరుగుతుంది..ఎన్డీఏ మూడింట రెండు వంతుల మెజారిటీని సమీకరించగలదా.. శరద్ పవార్ వర్గం, డీఎంకే వంటి పార్టీల తుది నిర్ణయం ఎలా ఉంటుంది.. అనే అంశాలపై దేశ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ సమావేశాల్లో జరిగే పరిణామాలు దేశ రాజకీయ దిశను ప్రభావితం చేసే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో గతంలో ఇండియా కూటమిలో ఉన్న డిఎంకె బయటకు వచ్చింది.దీంతో డిఎంకె కూడా కొంత మెత్తబడి ఎన్‌డిఎకు అనుకూలంగా మారనుందన్న సమాచారం. మరోవైపు తమిళనాడులో రాజకీయం మరింత వేడెక్కుతోంది. ఆ రాష్ట్రంలోని ఇండియా కూటమిలో విభేదాలు మరింత బయటపడుతున్నాయి. సీఎం జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం(టీవీకే)తో చేతులు కలిపేందుకు ద్రవిడ మున్నేట్ర కళగం(డీఎంకే) విముఖత చూపుతోంది. రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యర్థులుగా ఉన్న పార్టీలు.. జాతీయ స్థాయిలో మాత్రం కూటమిలో భాగస్వాములుగా కొనసాగవచ్చని విడుతలై చిరుతైగల్ కట్చి(వీసీకే) అధ్యక్షుడు తిరుమావళవన్ సూచించారు. దీనికి కాంగ్రెస్ మద్దతు తెలుపగా.. డీఎంకే మాత్రం ససేమిరా అంటోంది. ఈ సందర్భంగా డీఎంకే ఎంపీ గణపతి పి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. 'ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొమ్మిదేళ్లుగా మాతో ఉన్న కాంగ్రెస్.. ఇప్పుడు టీవీకేకు మద్దతిస్తోంది. ఇది వెన్నుపోటుతో సమానం. మంత్రి పదవుల కోసమే కాంగ్రెస్ డీఎంకేను వదిలేసింది. ఇప్పుడు వీసీకేను మధ్యవర్తిగా వాడుకుంటూ మళ్లీ డీఎంకేను ఒప్పించే ప్రయత్నం చేస్తోందని వ్యాఖ్యానించారు. కేరళ, బెంగాల్ తరహా రాజకీయాలు తమిళనాడులో పనికిరావని రాజ్‌కుమార్ స్పష్టం చేశారు. ప్రస్తుతం.. తమిళనాడులో టీవీకే మూడో ప్రధాన రాజకీయ పార్టీగా అధికారంలోకి వచ్చిందని, దీంతో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయన్నారు. అంతేకాకుండా.. ప్రస్తుతం పార్లమెంట్‌లో ఒక్క ఎంపీ కూడా లేని టీవీకేను ఇండియా కూటమిలో భాగంగా పరిగణించాలా అనే అంశంపైనా చర్చించాల్సిన అవసరముందని రాజ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ తమను వదులుకోవడం ద్వారా అది ఇండియా కూటమికే నష్టం చేకూరుస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. మొత్తంగా ఇప్పుడు బిజెపి గేమ్‌ప్లాన్ బాగా వర్కవుట్ అయ్యేలా కనిపిస్తోంది.

# జర్నలిస్టుల రైల్వే పాస్ సౌకర్యం పునరుద్ధరించాలి

## ఒంగోలు ఎంపీ మాగుంటకు ఏపీజేఈయూ వినతి


### కేంద్ర ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి న్యాయం చేస్తానని ఎంపీ హామీ -- జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘ చర్చ



**ఒంగోలు, జూలై 16(ప్రజా సీమ):** జర్నలిస్టులకు గతంలో అమలులో ఉన్న రైల్వే పాస్ సౌకర్యాన్ని తిరిగి పునరుద్ధరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్స్ యూనియన్ ప్రకాశం జిల్లా ప్రతినిధులు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు అడ్డగబొట్టు సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా గతంలో జర్నలిస్టులకు అందుబాటులో ఉన్న రైల్వే పాస్ సౌకర్యం నిలిపివేయడంతో వృత్తి నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. జిల్లాల మధ్య, రాష్ట్రాల మధ్య వార్తల సేకరణ కోసం తరచూ ప్రయాణాలు చేయాల్సి వస్తోందని, అందువల్ల రైల్వే పాస్ సౌకర్యాన్ని తిరిగి అమలు చేయాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, జర్నలిస్టుల సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైల్వే పాస్ సౌకర్యం పునరుద్ధరణకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని, జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో ఎల్లప్పుడూ అండగా ఉంటానని పేర్కొన్నారు. ఎంపీ స్పందనపై యూనియన్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం ప్రభుత్వాల దృష్టికి సమస్యలను తీసుకెళ్లే కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీజేఈయూ జిల్లా అధ్యక్షుడు అడ్డగబొట్టు సుబ్బారావు, ఆంధ్ర కలం ఎడిటర్ ఈర్ల శ్రీనివాసరావు, తెలుగు తల్లి ఎడిటర్ మేకపాటి మల్యాద్రి, ప్రకాశం జ్యోతి ఎడిటర్ వెంకట్రావు, సదా మీ కోసం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎం.వి. శ్రీనివాసులు, కలం వీరుడు ఎడిటర్ వి.బి. చెన్నయ్య, కలల దండోరా ఎడిటర్ అంగలకుర్తి ప్రసాద్, అక్షర భారతి ఎడిటర్ శాస్త్రి, ఉషా కిరణాలు ఎడిటర్ ఎస్.కే. హుమాయూన్ భాష, పయనించే కలం రిపోర్టర్ యోనా, జ్యోతి పత్రిక రిపోర్టర్ బి. జ్యోతి, ప్రకాశం న్యూస్ లైన్ ఎడిటర్ ఎస్. ప్రతాప్ రెడ్డి, డి ఛానల్ రిపోర్టర్ అశోక్, సూర్యజ్యోతి వార్త స్టాఫ్ రిపోర్టర్ అల్లూరి శీను, వాణి న్యూస్ ఎడిటర్ జోగి శ్రీనివాసరావు, ఈరోజు స్వరం ఎడిటర్ నాగూర్ వలి, స్వాతికిరణం స్టాఫ్ రిపోర్టర్ బి.ఎస్.ఎస్. సంజీవరాజు, అక్షర ప్రకాశం ఎడిటర్ బైరపనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అంతరజిల్లా ద్విచక్ర వాహనాల దొంగల ముఠా అరెస్ట్





### 15 మోటార్ సైకిళ్లు స్వాధీనం.. నిందితులను పట్టుకున్న ప్రకాశం జిల్లా పోలీసులు

**ఒంగోలు, జూలై 16 (ప్రజా సీమ)** అంతరజిల్లా స్థాయిలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను ప్రకాశం జిల్లా పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను, చట్టంతో సంఘర్షణకు గురైన ఒక బాలుడిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి సుమారు రూ.15 లక్షల విలువైన 15 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. చీమకుర్తి మండలం పి. నాయుడుపాలెం గ్రామానికి చెందిన వృద్ధుడి మోటార్ సైకిల్ దొంగతనం ఘటనపై నమోదైన కేసును పోలీసులు లోతుగా దర్యాప్తు చేశారు. నిందితులు దొంగతనం చేసే సమయంలో ఇంటి యజమాని అడ్డుకుంటే దాడి చేసేందుకు కర్ర, ఇనుప రాడ్డు వెంట తెచ్చుకున్నట్లు విచారణలో వెల్లడైంది. జిల్లా పోలీసు అధికారి హర్షవర్ధన్ రాజు పర్యవేక్షణలో, ఒంగోలు ఉపవిభాగ పోలీసు అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, చీమకుర్తి వలయ పోలీసు అధికారి ప్రసాద్ నేతృత్వంలో ప్రత్యేక బృందాలు సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టి, మంచికలపాడు కూడలి వద్ద నిందితులను అరెస్టు చేశాయి. నిందితుల వద్ద నుంచి మద్దిపాడు, సింగరాయకొండ, తంగుటూరు, మార్టూరు, కొత్తపేట, దర్శి, బల్లికురవ పోలీసు పరిధుల్లో చోరీకి గురైన 15 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే బండ్లమూడి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో దొంగతనం యత్నం కేసులోనూ వీరి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను పట్టుకున్న పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా పోలీసు అధికారి అభినందించారు.

# రెండు రోజుల్లో బి.ఎల్.ఓలకు శిక్షణ పూర్తి చేయాలని తాహసిల్దార్లకు ఆదేశాలు

### 85 ఏళ్లు పైబడిన ఓటర్లు, మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాల సవరణపై ప్రత్యేక దృష్టి

**మార్కాపురం, జూలై 16(ప్రజా సీమ):** సమగ్రమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీ కోసం అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత జిల్లాలోని తాహసిల్దార్లను ఆదేశించారు. గురువారం మార్కాపురం కలెక్టరేట్లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం, రెవెన్యూ అంశాలపై జిల్లాలోని తాహసిల్దార్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు 85 సంవత్సరాలు పైబడిన ఓటర్లు, మ్యాపింగ్ కాని ఓటర్ల వివాల సవరణ విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రతి తాహసిల్దారు తమ పరిధిలోని బి.ఎల్.ఓలకు శిక్షణ ఇచ్చి రెండు రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే 2024 నుంచి ఇప్పటివరకు ప్రజా సమస్యల పరిష్కారంలో సాధించిన పురోగతి, ప్రజలకు అందిన లబ్ధిపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో విధానపరమైన నిర్ణయాలు అవసరమైన సమస్యలను ప్రత్యేక నివేదిక రూపంలో పంపించాలని సూచించారు .సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, జిల్లాలోని తాహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## షైనింగ్ స్టార్ అవార్డుకు శ్రీ నలంద విద్యార్థి ఎంపిక

సిద్ధవటం (ప్రజా సీమ)



రాష్ట్ర ప్రభుత్వము ప్రతిస్టాత్మకంగా నిర్వహించే షైనింగ్ స్టార్ అవార్డుకు శ్రీ నలంద పాఠశాల విద్యార్థి ఎంపిక అయ్యారని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎన్ వెంకటేశు తెలిపారు.వీరు మాట్లాడుతూ గత ఏడాది పదవ తరగతిలో కోటపాటి గోపి సునంద 565 మార్కులు సాధించి,ఈ అవార్డును కైవసం చేసుకున్నారని వారన్నారు. అలాగే పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి ఏడాది మా పాఠశాల నుంచి షైనింగ్ స్టార్ అవార్డ్స్ కు ఎంపిక కావడం చాలా సంతోషమన్నారు. ఈ విజయానికి మా పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో అవార్డుకు ఎంపికైన విద్యార్థి కోటపాటి గోపి సునంద ను ప్రత్యేకంగా పాఠశాల కరస్పాండెంట్ మరియు అధ్యాపక బృందం అభినందించారు

## సిద్ధవటం ఎక్సైజ్ పరిధిలో 53 కేసులు నమోదు

### ఎక్సైజ్ సీఐ రాజశేఖర్

సిద్ధవటం (ప్రజా సీమ)



సిద్ధవటం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధి లోని అట్లూరు, సిద్ధవటం ఒంటిమిట్ట మండలాల్లో 53 మందిపై కేసులు నమోదు చేశామని ఎక్సైజ్ సిఐ రాజశేఖర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రమైన సిద్ధవటం, ప్రొహిబిషన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఆయన గురువారం మాట్లాడుతూ జనవరి నుండి జూన్ వరకు 6 నెలల కాల వ్యవధిలో 53 మందిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేశామని అందులో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వ్యక్తులు 41 మంది, అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తులు 12 మందిపై కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచామని తెలిపారు కొన్ని ప్రాంతాలలో అక్రమ మద్యం విక్రయిస్తున్నట్లు స్థానికుల నుండి ఫిర్యాదు రావడంతో మా సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి 68 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామని, అక్రమ మద్యం, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ నారాయణ పాల్గొన్నారు

## నారా లోకేష్ నాయకత్వంలో ముందుకు,,

వీరబల్లి(ప్రజా సీమ)

కడప జిల్లా పర్యటనలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని కడప జిల్లా పొద్దుటూరు నియోజకవర్గంలో మర్యాదపూర్వకంగా కలిసే అవకాశం లభించిందనీ,లోకేష్ అన్న నాయకత్వంలో పార్టీ అభివృద్ధి కోసం మరింత అంకితభావంతో పనిచేస్తాననిరాజంపేట ఐటీడీపి రాజంపేట జనరల్ సెక్రటరీ సాయిరాజు తెలియజేశారు.




## కొండూరులో ఉపాధి హామీ పథకం విచారణ రసాభాస

పెనగలూరు( ప్రజా సీమా )

పెనగలూరు మండలం కొండూరు గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం అమలులో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై గురువారం నిర్వహించిన విచారణ ఉద్రిక్తతకు దారితీసింది. పనులకు హాజరుకాకపోయినా హాజరు నమోదు వేసి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ గ్రామానికి చెందిన మద్దెల ప్రసాద్ తిరుపతి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదులో భాగంగా గ్రామంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ తనకు అనుకూలంగా ఉన్న కొందరి పేర్లపై డబుల్ జాబ్ కార్డులు ఉన్నాయని వాటి ద్వారా ఉపాధి హామీ నిధులను అక్రమంగా మళ్లించారని కూడా ఆరోపించారుఈ ఫిర్యాదుపై డ్వామా పీడీ ఆదేశాల మేరకు ఏపీడీ గ్రామానికి చేరుకుని సంబంధిత రికార్డులను పరిశీలిస్తూ విచారణ చేపట్టారు విచారణ జరుగుతున్న సమయంలో అక్కడికి చేరుకున్న రెండు వర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని, పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ గొడవకు దిగడంతో విచారణకు అంతరాయం ఏర్పడింది.



# వర్షాల కోసం ఎదురు చూస్తున్న రైతన్న

### అగ్నిగుండంలా మారుతున్న జిల్లా

### ఆందోళనలో అన్నదాతలు

కలకడ, ప్రజాసీమ :



అన్నమయ్య జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. గత ఏడాది ఇదే సమయంలో జిల్లాలో మంచి వర్షాలు కురవడంతో రైతులు ఉత్సాహంగా వేరుశనగ, కంది, పెసర, జొన్న, సజ్జ, రాగి తదితర పంటల సాగు పనులు ప్రారంభించారు. చాలాచోట్ల పంటలు మంచి దిగుబడిని ఇచ్చి రైతులకు ఊరటనిచ్చాయి.అయితే ఈసారి పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది .వాతావరణంలో ఏర్పడిన ఎల్‌నినో ప్రభావం కారణంగా నైరుతి రుతుపవనాల ప్రభావం తగ్గి, జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడం లేదని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. దీంతో జిల్లా వ్యాప్తంగా ఎండలు తీవ్రరూపం దాల్చి, పగటి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి.పలుచోట్ల మధ్యాహ్నం సమయంలో ప్రజలు బయటకు రావడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. అన్నమయ్య జిల్లా అగ్నిగుండంలా మారిందనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది.సాధారణంగా జూన్ చివరి నుంచి జూలై మధ్య నాటికి ఖరీఫ్ సాగు జోరందుకుంటుంది. రైతులు పొలాలను దున్ని, విత్తనాలు, ఎరువులు సిద్ధం చేసుకొని మొదటి వర్షం కోసం ఎదురుచూస్తారు. కానీ ఈసారి వర్షాలు లేకపోవడంతో వేలాది ఎకరాల్లో సాగు పనులు నిలిచిపోయాయి. ఇప్పటికే రైతులు అప్పులు చేసి వేరుశనగ విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసినప్పటికీ వర్షాలు లేకపోవడంతో విత్తనాలు వేయలేక ఆందోళన చెందుతున్నారు.వర్షాలు ఆలస్యమైతే వేరుశనగ దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలస్యంగా విత్తిన పంటలకు దిగుబడి తగ్గడమే కాకుండా, పురుగులు, తెగుళ్ల సమస్యలు కూడా పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ రంగ నిపుణులు సూచిస్తున్నారు.మరోవైపు చెరువులు, కుంటలు, వాగులు, కాలువల్లో నీటి నిల్వలు లేకపోవడంతో భూగర్భ జలాలు కూడా రోజురోజుకు తగ్గుతున్నాయి. అనేక ప్రాంతాల్లో బోర్లు నీరు ఇవ్వడం తగ్గిపోగా, పశువులకు తాగునీరు, పచ్చిమేత కొరత ఏర్పడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య కూడా క్రమంగా పెరుగుతోంది.ఈ పరిస్థితులతో రైతుల కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి.బ్యాంకులు, ప్రైవేట్ అప్పులు చేసి వ్యవసాయంపై ఆధారపడిన రైతులు వర్షాలు పడకపోతే పెట్టుబడులు కూడా తిరిగి రావని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని అనేక మండలాల్లో రైతులు ప్రతిరోజూ ఆకాశం వైపు చూస్తూ ఎప్పుడు వర్షం కురుస్తుందా అని ఎదురు చూస్తున్నారు.వాతావరణ పరిస్థితులు త్వరలో మారి మంచి వర్షాలు కురవాలని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు తగిన సూచనలు ఇవ్వడంతో పాటు, అవసరమైతే విత్తనాలు, ఎరువులు, ఇతర సహాయక చర్యలు అందించాలని రైతులు కోరుతున్నారు. రానున్న రోజుల్లో మంచి వర్షాలు కురిస్తేనే ఖరీఫ్ సాగు గాడిలో పడుతుందని అన్నదాతలు ఆశిస్తున్నారు.

# 26న ఏపీ రాష్ట్ర రజక ఐక్యత రౌండ్ టేబుల్ సమావేశం





### - ఎస్సీ హోదాతోనే రజకులకు విద్య,ఉద్యోగ,ఉపాధి అవకాశాలు

### - కరపత్రాలు విడుదల చేసిన రాష్ట్ర రజక సంఘాల సమాఖ్య నాయకులు

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా మదనపల్లె రజక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన మదనపల్లె పట్టణం గొల్లపల్లె క్రాస్ రోడ్డులో ఆదివారం శేషసాయి కళ్యాణ మండపం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక ఐక్యత ఆరవ రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరుతూ రాష్ట్ర రజక సంఘాల సమాఖ్య నాయకులు పిలుపునిచ్చారు.అలాగే కరపత్రాలు విడుదల చేశారు.గురువారం స్థానిక మధుసూదన థియేటర్ సమీపంలో గల దోబి ఘాట్ నందు రాష్ట్ర రజక సంఘాల సమాఖ్య వర్కింగ్ చైర్మన్ ముసలికుంట నాగయ్య ఆధ్వర్యంలో,రాయలసీమ జిల్లాల జోన్ ఇంచార్జ్ ముదిమడుగు రామ్మూర్తి,మదనపల్లె పట్టణ అధ్యక్షులు నాగరాజుల అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర రజక సంఘాల సమాఖ్య చైర్మన్ షణ్ముగం రాష్ట్ర కన్వీనర్ అక్కినపల్లి లక్ష్మయ్య,రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ ముసలికుంట నాగయ్య,రాయల సీమ జిల్లాల జోన్ ఇంచార్జ్ ముదిమడుగు రామ్మూర్తి,పట్టణ అధ్యక్షుడు నాగరాజులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజకులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు.ఎస్సీ హోదా మాత్రమే రజకులను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లి రక్షణ కల్పిస్తుందని పేర్కొన్నారు.విద్య,ఉపాధి,ఉద్యోగం ఎస్సీ హోదాతో మాత్రమే సాధ్యమవుతాయని పేర్కొన్నారు .దేశంలోని 18 రాష్ట్రాలతోపాటు మూడు కేంద్ర పాలిత ప్రాంతాలలో ఎస్సీ జాబితాలో ఉన్న రజకులకు ఏపిలో అన్యాయం జరుగుతోందని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అసెంబ్లీలో రజకులకు ఎస్సీ హోదా కల్పిస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు.ఎన్నో ఏళ్లగా అణచివేతకు గురి అవుతున్న రజకులకు ఎస్సీ హోదాతోనే రక్షణ సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.ఈనెల 18వ తేదీన మదనపల్లెకు వస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రజకులకు ఎస్సీ హోదా కల్పిస్తామనే ప్రకటన చేస్తారని రాష్ట్రంలోని 27 లక్షల మంది రజకులు విశ్వాసంతో ఎదురు చూస్తున్నారని గుర్తు చేశారు.రజకులను ఎస్సీ జాబితాలో చేర్చుతామని 2014లో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో పెట్టడంతో పాటు పాదయాత్రలోనూ హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు .అంతేకాకుండా గవర్నర్ ప్రసంగంలోనూ పెట్టడం,మహానాడులో తీర్మానం చేయడం,2018 రజకులను ఎస్సీ జాబితాలో చేర్చడం కోసం కమిటీని కూడా వేశారని,ఆ కమిటీ మూడు జిల్లాలలో పర్యటించి అభిప్రాయ సేకరణ పూర్తిచేసిన అనంతరం ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి రావడంతో అంతటితో ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రజకుల ఎస్సీ జాబితా అంశాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు.దీంతో 2024 ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా రజకులంతా ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించి గెలుపుకు కృషి చేయడం జరిగిందని గుర్తుచేశారు.రజకుల స్థితిగతులను పూర్తిగా గుర్తించిన తెలుగుదేశం పార్టీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబులు రజకుల ఎస్సీ జాబితా కోసం అధ్యయన కమిటీని ఏర్పాటు చేసి అసెంబ్లీలో తీర్మానం చేసే కేంద్రానికి పంపించి న్యాయం చేయాలని కోరారు.అంతే కాకుండా ఈనెల 26వ తేదీన మదనపల్లెలో జరిగే ఆరవ రౌండ్ టేబుల్ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి ముఖ్య ప్రతినిధులతోపాటు అన్నమయ్య జిల్లా నుంచి పెద్దఎత్తున రజక కుటుంబ సభ్యులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధిక సంఘం నాయకులు మిల్లు వెంకటరమణ,కలిచర్ల రామ్మూర్తి, రవి,వెంకట లక్ష్మమ్మ, రెడ్డప్ప ,ధర్మవరం వెంకటరమణ,ముత్యాలు,శ్రీరాములు పాల్గొన్నారు.

# ఈనెల 19న మత్స్యకార,బెస్త ఉపకులాల జిల్లా విస్తృతస్థాయి సమావేశం

### - హాజరుకానున్న రాష్ట్రస్థాయి బెస్త ప్రముఖులు

### - జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు మడితం రమణ పిలుపు

మదనపల్లె (ప్రజా సీమ) :




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంప్రదాయ బెస్త మత్స్యకారుల ఉపకులాల సంక్షేమ సంఘం ఆదేశానుసారం బెస్త సంక్షేమ సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మడితం రమణ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ అనగా (ఆదివారం) మదనపల్లె పట్టణంలో జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు బెస్త సంక్షేమ సంఘం నాయకులు పేర్కొన్నారు.గురువారం ది మదనపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి అన్నమయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు యం.సురేంద్ర బాబు,అధ్యక్షులు మడితం రమణ,జిల్లా ఉపాధ్యక్షులు బి.సి రెడ్డెప్ప,జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటేష్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మడితం రమణ మాట్లాడుతూ బెస్త కులస్తుల అభివృద్ధి,సంక్షేమానికి చేపట్టవలసిన కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు.జిల్లాలో మొత్తం 50 గ్రామాలలో బెస్తలు నివసిస్తున్నారని,ప్రతి గ్రామానికి వెళ్లి ఈ సమావేశానికి హాజరు కావాలని కరపత్రాలు పంపిణీ చేశామన్నారు.ఈ సమావేశానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గువ్వల గంగాధర్,రాష్ట్ర అధ్యక్షులు నడికుదిటి అర్జున్,బెస్త కార్పొరేషన్ ఛైర్మన్ బొమ్మన శ్రీధర్,ఆప్కాబ్ చైర్మన్ యాదగిరి రామ్ ప్రసాద్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల ముత్యాలు,గౌరవ సలహాదారు డాక్టర్ వెంకటరామయ్య మరియు రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు,బెస్త కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్లు,అన్నిజిల్లాల అధ్యక్షులు,బెస్త ప్రముఖులు,14 ఉపకులాల ప్రముఖ హాజరై వారి అమూల్యమైన సలహాలు అందిస్తారని వెల్లడించారు.మదనపల్లె పట్టణం,రామారావు కాలనీ,శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు ఈనెల 19వ తేదీ ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి జిల్లా నుండే కాకుండా రాష్ట్రం నలుమూలల నుండి బెస్త కులబాంధవులు అధిక సంఖ్యలో హాజరై ఈ సమావేశనికి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో గిరి,శ్రీనివాసులు,వెంకటేష్,వేణు,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# గుడిబండ రైతులకు విద్యుత్ సమస్యల నుంచి ఊరట

## ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చొరవతో 5 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

**అధిక లోడుకు శాశ్వత పరిష్కారం.. రైతుల ఆనందం**

**కలకడ ప్రజాసీమ:**

పీలేరు నియోజకవర్గంలోని గుడిబండ గ్రామంపై ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ మరోసారి స్పష్టమైంది.గుడిబండ సబ్‌స్టేషన్ పరిధిలో అధిక విద్యుత్ లోడు కారణంగా గత కొంతకాలంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయ మోటార్లకు సరైన విద్యుత్ సరఫరా లేకపోవడం, తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడటం వల్ల సాగు పనులు ప్రభావితమవుతున్నాయి.ఈ సమస్యను రైతులు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించారు. ఎమ్మెల్యే చొరవతో గుడిబండ సబ్‌స్టేషన్‌లో 5 ఎంవీఏ సామర్థ్యం గల కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు.కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు వల్ల సబ్‌స్టేషన్‌పై ఉన్న అధిక లోడు తగ్గడంతో పాటు రైతులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందే అవకాశం ఏర్పడింది. దీంతో వ్యవసాయ పనులు సజావుగా సాగేందుకు ఎంతో ఉపయోగపడుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో పీలేరు విద్యుత్ శాఖ ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, ఎంఆర్టీ ఈఈ విజయభాస్కర్, కన్‌స్ట్రక్షన్ ఈఈ శ్రీనివాసులు, డీఈఈ రమణారెడ్డి, వాయల్పాడు ఏఈ రాజశేఖర్, కలకడ ఏఈ అరుణ్ కుమార్, ఆపరేషన్ ఏఈఈ సుబ్రమణ్యం, ఎల్ఐ మస్తాన్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనంద్ రెడ్డి, పీరయ్య, గ్రామ పెద్దలు, రైతులు, గ్రామస్తులు మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆనంద రెడ్డి మాట్లాడుతూ, గుడిబండ గ్రామ అభివృద్ధిపై ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, గ్రామ ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి వెంటనే పరిష్కారం చూపిస్తున్నారని కొనియాడారు. రైతుల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ విద్యుత్, రహదారులు, తాగునీరు, సాగునీరు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు వల్ల పంటలకు సకాలంలో నీరు అందించి మెరుగైన దిగుబడులు సాధించగలమనే ఆశాభావం వ్యక్తం చేశారు. గుడిబండ గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఇదే విధంగా అండగా నిలవాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.



# బొప్పాయి మార్కెటింగ్‌పై రైతులు, వ్యాపారులతో జిల్లా ఉద్యాన శాఖ అధికారుల సమావేశం.

**రైల్వే కోడూరు జులై 16 (ప్రజా సీమ ):**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు ఉద్యాన శాఖ అధికారి జయ భరత్ రెడ్డి ఆధ్వర్యంలో రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన బొప్పాయి రైతులు మరియు వ్యాపారులతో బొప్పాయి మార్కెటింగ్‌లో ఏర్పడుతున్న ధరల హెచ్చుతగ్గులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు బొప్పాయి సాగు వ్యయం గణనీయంగా పెరిగిందని, గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరగా, వ్యాపారులు మార్కెట్‌లో డిమాండ్, సరఫరా, దిగుబడుల రాక మరియు ప్రస్తుత మార్కెట్ పరిస్థితులను బట్టి ధరలు నిర్ణయించబడుతున్నాయని వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ, రైతులు నాణ్యమైన, పరిపక్వమైన పండ్లను మాత్రమే కోయాలని, పంట అనంతర నిర్వహణలో శాస్త్రీయ పద్ధతులు పాటించాలని సూచించారు. అలాగే వ్యాపారులు రైతులకు గిట్టుబాటు ధరలు అందే విధంగా సహకరించాలని కోరారు.సమావేశం అనంతరం అధికారులు రైల్వే కోడూరు మండలం మాధవరంపోడు గ్రామంలోని బొప్పాయి తోటలను సందర్శించి పంట పరిస్థితులను పరిశీలించి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. అనంతరం సెట్టిగుంటలోని వర్ష ఫుడ్ ప్రొడక్ట్స్ (మామిడి పల్ప్ తయారీ యూనిట్) ను సందర్శించి, మామిడి సేకరణ (మాంగో ప్రొక్యూర్మెంట్ ) ప్రక్రియలో రైతుల నమోదు (ఎన్రోల్మెంట్ ) విధానాన్ని పరిశీలించారు. అలాగే యూనిట్‌లో మామిడి పండ్ల ప్రాసెసింగ్, మామిడి పల్ప్ తయారీ, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ విధానం మరియు మార్కెటింగ్ అవకాశాలను పరిశీలించి అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఉద్యాన శాఖ అధికారులు శివకుమారి భాస్కర్ లోకేష్, గ్రామ ఉద్యాన సహాయకులు (వి హెచ్ ఏ లు ) దినేష్, రూపేష్, బొప్పాయి రైతులు మరియు వ్యాపారులు పాల్గొన్నారు.





# మానవత్వానికి మారుపేరు డ్రైవర్ సుధాకర్

**మరణానంతరం కూడా కుటుంబానికి అండగా నిలిచిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ**

**కలకడ ప్రజాసీమ:**

తిరుపతి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శాంతిరథం (వైకుంఠ రథం) డ్రైవర్‌గా సేవలందించిన సుధాకర్ జీవితాంతం మానవసేవే మహోన్నత ధ్యేయంగా భావించి ఎందరికో ఆదర్శంగా నిలిచారని సంస్థ చైర్మన్ మాధవ నాయుడు అన్నారు.వారం రోజుల క్రితం సుధాకర్ అనారోగ్యంతో మృతి చెందగా, అప్పటికే ఆయన అంత్యక్రియలకు హాజరైన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.అనంతరం గురువారం నిర్వహించిన శుభస్వీకార కార్యక్రమానికి హాజరై మరోసారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని అన్నారు.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామచంద్రరెడ్డి అందించిన సహాయంతో పాటు తిరుపతి యూనిట్ సభ్యులు కలిసి రూ.25 వేల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. కలకడ యూనిట్ అధ్యక్షుడు భానుప్రసాద్ నాయుడు, కమిటీ సభ్యులు కుటుంబ సభ్యులకు పండ్లు అందించి ఓదార్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సేవ చేయాలనే సంకల్పానికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఒక దిక్సూచిగా నిలుస్తోందన్నారు. ఉచిత ఫ్రీజర్ బాక్స్ సేవలతో పాటు, ఆపదలో ఉన్న అనేక కుటుంబాలకు చేయూతనిస్తూ మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తోందని పేర్కొన్నారు.డ్రైవర్ సుధాకర్ కూడా వేలాది అంతిమయాత్రలకు సేవలందిస్తూ నిస్వార్థ సేవాభావంతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.అలాగే, సుధాకర్ కుమారుడు కిరణ్ తేజకు ఉపాధి అవకాశం కల్పించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని సంస్థ ప్రతినిధులు హామీ ఇచ్చారు. మృతుడి భార్య దేవి, కుమార్తె భవితకు నగదు సహాయంతో పాటు అవసరమైన మద్దతు అందించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి యూనిట్‌కు చెందిన ఆర్. మాధవ నాయుడు రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే రవిచంద్ర, వై.వి. రమణ, సయ్యద్ సాహెబ్, లక్ష్మన్న, వెంకటసుబ్బయ్య, సుధాకర్ తదితర మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# సర్ ప్రక్రియపై బిఎల్ ఏ మరియు లీగల్ సెల్ టీంతో సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు.

**రైల్వేకోడూరు జులై 16 (ప్రజాసీమ )**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఉంది సర్ ( స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్) కు సంబంధించి వార్ రూమ్ లో బీఎల్ఏ లు, లీగల్ సెల్ వారితో తో సమావేశమైన రైల్వే కోడూరు మాజీ శాసనసభ్యులు వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రైల్వే కోడూరు నియోజకవర్గం ఇంచార్జ్ కొరముట్ల శ్రీనివాసులు. సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ అందతీఅ కృషి వలన ఇప్పటివరకు 90% శాతానికి పైగా పూర్తి చేశామని తెలియజేస్తూ అనంతరం ఇప్పటివరకు నమోదైన ఓట్ల శాతాన్ని మరల పరిశీలించి మరియు పలు గ్రామాలలో చిన్న చిన్న సమస్యలు ఏర్పడ్డాయనీ వాటిని ఏ విధంగా పరిష్కరించాలో వారికి వివరించి సమయం ఇంకా ఎనిమిది రోజులు ఉన్నందున ఎక్కడైనా ఇంకా నమోదు కాని ఓట్లను త్వరగా ఎక్కించి బిఎల్ఓ ద్వారా జాగ్రత్తలు తీసుకొని ఒక్క ఓటు కూడా విడవకుండా డిజిటలైజేషన్ చేయించాలని నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాదినేని వెంకట్ రెడ్డి, రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు భరత్ కుమార్ రెడ్డి, పర్వతం విజయ్ కుమార్ రెడ్డి,లీగల్ సెల్ సభ్యులు మధు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండల నాగేంద్ర, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నందా బాల, గునిశెట్టి రమేష్, మండల బూత్ కమిటీ అధ్యక్షుడు సుంకేసుల చైతన్య,ఎంపీటీసీ బండారు మల్లికార్జున, రత్తయ్య, యువ నాయకులు దాడిశెట్టి సిద్దు,ఓసురు లక్ష్మయ్య, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఆదిత్యలో అట్టహాసంగా యు.హెచ్.వి క్లబ్ ప్రారంభం

**- ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

విద్యార్థులలో నైతిక విలువలు,సామాజిక బాధ్యత,పర్యావరణ స్పృహ,సమగ్ర వ్యక్తిత్వ వికాసం కోసం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం 'యూనివర్సల్ హ్యూమన్ వాల్యూస్ (యు.హెచ్.వి) క్లబ్'ను ఘనంగా ప్రారంభించారు.కార్యక్రమం ప్రార్థనతో మొదలై,కన్వీనర్ డాక్టర్ వి.ఆర్.సితార విద్యార్థులు బాధ్యతాయుత నిపుణులు,దయగల పౌరులుగా ఎదగడానికి మానవ విలువల అవసరాన్ని వివరించారు.డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సాంకేతిక విద్యకు నైతిక విలువలు,నిజాయితీ,సానుభూతి తోడైతేనే పరిపూర్ణత చేకూరుతుందని చెప్పారు.విద్యార్థులు క్లబ్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొని స్థిరమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు పెయ్యాల అధ్యక్షత వహిస్తూ పరస్పర గౌరవం,బాధ్యత,కృతజ్ఞత,పర్యావరణ పరిరక్షణ వంటి విలువలను పెంపొందించేందుకు క్లబ్ వేదికగా ఉంటుందని అన్నారు.కో-ఆర్డినేటర్ జి.పి.విష్ణు నారాయణ విద్యార్థులతో 'యు.హెచ్.వి ప్రతిజ్ఞ' చేయించి,నైతిక జీవనం,బాధ్యతాయుత పౌరసత్వం పట్ల నిబద్ధతను పునరుద్ఘాటించారు.ఎన్.ప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు.తరువాత, ఐక్యరాజ్యసమితి జీరో హంగర్ లక్ష్యంతో కళాశాల ప్రాంగణంలో ర్యాలీ నిర్వహించారు.ఆహార వృథా నివారణ,బాధ్యతాయుత వినియోగంపై విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని అవగాహన కల్పించారు.అధ్యాపకులుసిబ్బంది,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విలువలతో కూడిన విద్యా వాతావరణానికి ఒక ముఖ్యమైన అడుగు వేశారు.




# మిట్స్ అధ్యాపకురాలు గుత్తి నాగశ్వేతకు అరుదైన గౌరవం

**- ఐఈఈఈ సీనియర్ మెంబర్ గ్రేడ్ కైవసం**

**మదనపల్లె (ప్రజా సీమ)**

మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ)లో అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు అలుమ్ని రిలేషన్స్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ గుత్తి నాగశ్వేత,ప్రతిష్ఠాత్మకమైన ఐఈఈఈ సీనియర్ మెంబర్ గ్రేడ్‌ను సాధించారు.ఇంజినీరింగ్ మరియు సాంకేతిక రంగాల్లో పదేళ్లకు పైగా వృత్తిపరమైన అనుభవంతో పాటు,విశిష్టమైన సాంకేతిక సేవలు,పరిశోధనా విజయాలు,నాయకత్వ లక్షణాలు, వృత్తిపరమైన నైపుణ్యాలను గుర్తిస్తూ ఆమెకు ఈ అంతర్జాతీయ స్థాయి గౌరవం లభించిందని యూనివర్సిటీ వైస్ ఛాన్సులేర్ డాక్టర్ సి.యువరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతిష్టాత్మక గుర్తింపు హోదా పొందిన డాక్టర్ గుత్తి నాగశ్వేతను మిట్స్ ఫౌండర్ మరియు చాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో చాన్సలర్ నాదెళ్ల ద్వారకానాథ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,వైస్ చాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్,రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ మరియు ఐఈఈఈ కో-ఆర్డినేటర్ డాక్టర్ సి.కుమార్ అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందించారు.



# ముఖ్యమంత్రి చంద్రబాబుకు అఖండ స్వాగతం పలుకుదాం

**- తెలుగుదేశం శ్రేణులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపు**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన మదనపల్లి జిల్లాను సాకారం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 18వ తేదీ అనగా శనివారం మదనపల్లి పర్యటనకు విచ్చేస్తున్న నేపథ్యంలో అపూర్వ స్వాగతం పలుకుదామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు.గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన జిల్లా ఏర్పాటు అయిన తర్వాత తొలిసారిగా విచ్చేస్తున్న స్వర్ణాంధ్ర నిర్మాత,మదనపల్లి అభివృద్ధి ప్రదాత సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలపాలన్నారు.ఈ పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని,కనివిని ఎరుగని రీతిలో స్వాగతం పలికేందుకు ప్రజల సిద్ధం కావాలన్నారు.మదనపల్లి చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ పర్యటనను ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గంగారపు రామ్మూర్తి నాయుడు,నంద కుమార్,రామిశెట్టి కృష్ణ (కమలామ్రి),రాగినేని రఘుపతి నాయుడు,పెంచుపాడు స్వామి,పూల మురళి తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి మదనపల్లె పర్యటనను విజయవంతం చేయండి

## - టీడీపీ యువ నాయకులు కొణిదెల లోకేష్ పిలుపు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం అన్నమయ్య జిల్లా మదనపల్లిలో చేపట్టనున్న పర్యటనను విజయవంతం చేయాలని నియోజకవర్గం టీడీపీ యువ నాయకులు కొణిదెల లోకేష్ పిలుపునిచ్చారు.మదనపల్లిలో జరుగనున్న ముఖ్యమంత్రి పర్యటనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్దఎత్తున హాజరు కావాలని కోరారు.జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలంతా సహకరించాలని,పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.ముఖ్యమంత్రి పర్యటనతో అన్నమయ్య జిల్లా మదనపల్లె అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని టీడీపీ యువ నాయకులు కొణిదల లోకేష్ విజ్ఞప్తి చేశారు.పార్టీ శ్రేణులు,ప్రజలు,మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలపాలని సూచించారు.



# విద్యార్థులకు ప్రభుత్వానికి మధ్య వారధిలా వ్యవహరించాలి

**టిఎన్ఎస్ఎఫ్ శ్రేణులకు మంత్రి నారా లోకేష్ పిలుపు.**

రాజంపేట,ప్రజా సీమ; విద్యార్థులకు ప్రభుత్వానికి వారధిలా టీఎన్ఎస్ఎఫ్ పనిచేయాలని మంత్రి నారా లోకేష్ సూచించారు. బుధవారం కడప జిల్లా పర్యటనలో భాగంగా ఆయనను కలిసిన టిఎన్ఎస్ఎఫ్ నాయకులకు ఆయన పలు సూచనలు చేశారు. సందర్భంగావిద్యాశాఖ మంత్రి దృష్టికి అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలి భూ ఆక్రమణలపై టిఎన్ఎస్ఎఫ్ తరపున ఫిర్యాదు చేశారు. రాష్ట్రస్థాయి అధికారులతో అన్నమాచార్య కళాశాల భూ అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని టిఎన్ఎస్ఎఫ్ విజ్ఞప్తి చేశారు.విద్యాశాఖ బలోపేతానికి టీఎన్ఎస్ఎఫ్ ముందడుగు వేయాలనీ,విద్యార్థులకు అందే ప్రభుత్వ పథకాలపై టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థులకు అవగాహన కల్పించాలనీ,ప్రభుత్వం నుంచి అందించే వసతులను విద్యార్థులకు సరిగా అందుతున్నాయా లేదా అని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పరిశీలించాలనీ,ప్రభుత్వం తరపున టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలవాలనీ,విద్యార్థుల చదువులకు ఇబ్బంది కలిగే సమస్యలను ఎప్పటికప్పుడు టిఎన్ఎస్ఎఫ్ ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలనీ,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, విద్యా పథకాలను టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థులకు తెలియజేయాలనీ,తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని,సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మకుండా విద్యార్థులకు టిఎన్ఎస్ఎఫ్ అవగాహన కల్పించాలనీవిద్యాశాఖ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ని కలిసిన టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ కు సూచించారు.




# రెండేళ్లలో నాయుడుపాలెంకు రూ.1 కోట్లకు పైగా అభివృద్ధి: ఎమ్మెల్యే ప్రశాంతి





**కొడవలూరు జులై 16 (ప్రజా సీమ)**

- గత ప్రభుత్వం పనులను మధ్యలో వదిలేస్తే, కూటమి ప్రభుత్వం వాటిని పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తోందని కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. గురువారం కొడవలూరు మండలం నాయుడుపాళెంలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్డు, రూ.21 లక్షలతో నిర్మించిన నాలుగు సీసీ రోడ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే నాయుడుపాళెం పంచాయతీలో రూ.1 కోట్లకు పైగా అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలోని మిగిలిన 1.10 కిలోమీటర్ల రహదారిని కూడా రూ.40 లక్షలతో త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన అమలులో, రహదారుల నాణ్యతలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే రెండో స్థానంలో నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు. కొడవలూరు కిసాన్ సెజ్‌కు మళ్లీ ఊపిరి పోసేందుకు చర్యలు ప్రారంభమయ్యాయని, పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు.రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు, సకాలంలో ఎరువుల సరఫరా, ధాన్యం కొనుగోళ్ల చెల్లింపులు, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్యసాయం వంటి హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.ఓటర్ల నమోదు ప్రక్రియ గడువు పొడిగించిన నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి విజయానికి నాయకులు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి భరోసా ఇచ్చారు.

# కాంట్రాక్టు అధ్యాపకుల రెన్యువల్‌కు దరఖాస్తుల ఆహ్వానం

## - ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.బ్రహ్మో చారి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి కాంట్రాక్టు అధ్యాపకుల రెన్యువల్ ప్రక్రియ ప్రారంభమైనట్లు మదనపల్లె ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.బ్రహ్మోచారి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యా కమిషనర్ జారీ చేసిన నోటిఫికేషన్ మేరకు అన్నమయ్య జిల్లా పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో గత విద్యా సంవత్సరంలో కాంట్రాక్టు అధ్యాపకులుగా విధులు నిర్వహించిన వారికి మాత్రమే రెన్యువల్ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు.అర్హులైన అధ్యాపకులు జూలై 18లోపు దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.మదనపల్లె ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు సంబంధించిన దరఖాస్తులను కళాశాల ప్రిన్సిపల్‌కు జూలై 20వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలని కోరారు.జిల్లా సెలక్షన్ కమిటీ సమక్షంలో జూలై 24న కౌన్సెలింగ్ నిర్వహించబడుతుందని,రెన్యువల్‌కు ఎంపికైన కాంట్రాక్టు అధ్యాపకులు జూలై 25న ఒప్పందంపై సంతకం చేసి విధుల్లో కొనసాగాల్సి ఉంటుందని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు.



# టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడుని కలిసిన జంగాల శివరాం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) చైర్మన్ బి.ఆర్ నాయుడు,ఏఈఓ వెంకయ్య చౌదరిని కలిసిన రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లతోపాటు మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం రాయల్ మర్యాదపూర్వకంగా కలిశారు.గురువారం తిరుమలలోని ఆయన చాంబర్ నందు కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శివరామ్ రాయల్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధికి బి.ఆర్.నాయుడు ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు.తిరుమల పవిత్రతను కాపాడుతూ భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తున్నారని కొనియాడారు.ఆయన నేతృత్వంలో టీటీడీ మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.అనంతరం ఏఎంసీ చైర్మన్లు కలియుగ దైవం తిరుమల శ్రీవారిని దర్శించుకుని కూటమి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన వెల్లడించారు.



# ఒంగోలు ఎంపీ మాగుంటను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీజేఈయూ జిల్లా యూనియన్

**జర్నలిస్టుల సంక్షేమం, యూనియన్ భవిష్యత్ కార్యాచరణపై ఎంపీతో విస్తృత చర్చ**

**మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభం.. జర్నలిస్టుల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తా -- ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి**

**ఒంగోలు, జూలై 17 (ప్రజా సీమ)**

ప్రకాశం జిల్లా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డిని ఏపీ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. జిల్లా యూనియన్ ఏర్పాటు అనంతరం తొలిసారిగా ఎంపీని కలిసిన ప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు యూనియన్ భవిష్యత్ కార్యాచరణ, జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధికి చేపట్టనున్న కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా యూనియన్ అధ్యక్షుడు అడ్డగబొట్టు సుబ్బారావు మాట్లాడుతూ, జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, వారి సంక్షేమం, వృత్తి నైపుణ్యాల పెంపు, సామాజిక బాధ్యతల నిర్వహణలో యూనియన్ చేపట్టనున్న కార్యక్రమాలను ఎంపీకి వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా జర్నలిస్టులకు అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలయ్యేలా తన సహకారం అందిచాలని కోరారు.దీనికి స్పందించిన ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తోందని అన్నారు. ప్రజలకు వాస్తవ సమాచారాన్ని చేరవేయడంలో జర్నలిస్టులు విశేష బాధ్యత నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. యూనియన్ చేపట్టే నిర్మాణాత్మక కార్యక్రమాలకు తన పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.అనంతరం యూనియన్ సభ్యులు ఎంపీకి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ బలోపేతం, సభ్యుల ఐక్యత, జిల్లాలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలుపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ అధ్యక్షుడు అడ్డగబొట్టు సుబ్బారావు, కార్యదర్శి ఆంధ్ర కలం ఎడిటర్ ఈర్ల శ్రీనివాసరావు, తెలుగు తల్లి ఎడిటర్ మేకపాటి మల్యాద్రి, ప్రకాశం జ్యోతి ఎడిటర్ వెంకట్రావు, సదా మీ కోసం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎం.వి. శ్రీనివాసులు, కలం వీరుడు ఎడిటర్ వి.బి. చెన్నయ్య, కలల దండోరా ఎడిటర్ అంగలకుర్తి ప్రసాద్, అక్షర భారతి ఎడిటర్ శాస్త్రి, ఉషా కిరణాలు ఎడిటర్ ఎస్.కే. హుమాయూన్ భాష, పయనించే కలం రిపోర్టర్ యోనా, జ్యోతి పత్రిక రిపోర్టర్ బి. జ్యోతి, ప్రకాశం న్యూస్ లైన్ ఎడిటర్ ఎస్. ప్రతాప్ రెడ్డి, డి ఛానల్ రిపోర్టర్ అశోక్, సూర్యజ్యోతి వార్త స్టాఫ్ రిపోర్టర్ అల్లూరి శీను, వాణి న్యూస్ ఎడిటర్ జోగి శ్రీనివాసరావు, ఈరోజు స్వరం ఎడిటర్ నాగూర్ వలి, స్వాతికిరణం స్టాఫ్ రిపోర్టర్ బి.ఎస్.ఎస్. సంజీవరాజు, అక్షర ప్రకాశం ఎడిటర్ బైరపనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటనకు ముందు కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించిన ఇన్‌చార్జి ఎస్పీ

**నరసరావుపేట, జూలై 16 (ప్రజా సీమ)**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ జూలై 17న నరసరావుపేటలో పర్యటించనున్న నేపథ్యంలో పల్నాడు జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ బి. ఉమామహేశ్వర్ గురువారం కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఇస్సాపాలెం హెలిప్యాడ్ నుంచి కోడెల శివప్రసాద్ స్టేడియం వరకు కాన్వాయ్ మార్గాన్ని పరిశీలించిన ఆయన, బందోబస్తు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. కాన్వాయ్ మార్గంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చోట్ల ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎస్పీ వెల్లడించారు.



# పొగాకు రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## కనిగిరిలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో పొగాకు రైతు దీక్ష

**కనిగిరి జూలై 16 (ప్రజా సీమ)**

మార్కాపురం జిల్లా కనిగిరిలో పొగాకు రైతులకు మద్దతుగా నిర్వహించిన పొగాకు రైతు దీక్ష కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రులు మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్, మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కె.పీ. నాగార్జునరెడ్డి, కనిగిరి ఇన్‌చార్జ్ దద్దాల నారాయణ యాదవ్, ఒంగోలు ఇన్‌చార్జ్ చుండూరు రవితో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి, గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు రైతులకు అన్ని విధాలుగా అండగా నిలవాలని కోరారు. రైతుల హక్కుల కోసం వైఎస్సార్సీపీ నిరంతరం పోరాడుతుందని వారు స్పష్టం చేశారు



## క్రెడిట్ ఔట్ రీచ్ కార్యక్రమ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి

# కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశంలో పాల్గొన్న ముఖ్య అనేతలు

**నరసరావుపేట, జూలై 16 (ప్రజా సీమ):**

ఈ నెల 17న నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్న ప్రతిష్ఠాత్మక క్రెడిట్ ఔట్రీచ్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా ముఖ్య నేతలు ప్రత్యేక దృష్టి సారించారు. గురువారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతిక శుక్లా అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద బాబు,నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ జానీ సైదా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. సభా వేదిక, లబ్ధిదారుల సౌకర్యాలు, ట్రాఫిక్ నిర్వహణ, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్, హెలిప్యాడ్ తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు, లబ్ధిదారులు హాజరుకానున్నందున ప్రతి ఏర్పాటును పకడ్బందీగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే అరవింద బాబు అధికారులను కోరారు. కేంద్ర మంత్రి, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.




## సర్ కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలి

### ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ సూచన

**ఒంగోలు, జూలై 16 (ప్రజా సీమ)**

ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ గురువారం అమరావతి నుంచి సర్ కార్యక్రమం నిర్వహణపై జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి హాజరై, జిల్లాలో ఇప్పటివరకు చేపట్టిన సర్ కార్యక్రమం పురోగతిని వివరించారు.ఈ సందర్భంగా వివేక్ యాదవ్ మాట్లాడుతూ సర్ కార్యక్రమాన్ని అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని, ఇప్పటివరకు జరిగిన నమోదు ప్రక్రియను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించాలని అధికారులకు సూచించారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరెడ్డి దిశ దిన కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి

**బేస్తవారిపేట. జూలై 16 (ప్రజా సీమ)**

బేస్తవారిపేట పట్టణంలో ఎస్సైగ విధులు నిర్వహిస్తున్న ఎస్సై రవీంద్రారెడ్డి తండ్రి మృతి చెందగా ఆయన దిశ దిన కార్యక్రమానికి నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలం అల్లిపురం గ్రామంలో దిశ దిన కార్యక్రమానికి బేస్తవారిపేట ఎంపీపీ వేగినాటి ఓసు రా రెడ్డి.జడ్పిటిసి రాజయ్య.మండల అధ్యక్షుడు ఆవుల శ్రీధర్ రెడ్డి.వైస్ ఎంపీపీ కాజా మియా.పిట్టిగాయగుల్ల ఎంపీటీసీ మల్లెల శేఖర్ రెడ్డి.వెన్న భాస్కర్ రెడ్డి .మాచర్ల వెంకటేశ్వర రెడ్డి .ఈశ్వర్ రెడ్డి.రామాంజనేయ రెడ్డి.బండి శ్రీహరి రెడ్డి.లు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల చేసి ఘనంగా నివాళులు అర్పించారు.



## మృతురాలు జయమ్మ కుటుంబానికి జేసీ అగ్రహారం సర్పంచ్ మేకల రమణ ఆర్థిక సహాయం

**బేస్తవారిపేట. జూలై 16 (ప్రజా సీమ)**

బేస్తవారిపేట మండలంలోని పాత మల్లాపురం ఎస్సీ కాలనీకి చెందిన ముల్లపాటి జయమ్మ (35) అనారోగ్య కారణాల వలన మృతి చెందిన విషయం తెలుసుకున్న జేసీ అగ్రహారం సర్పంచ్ మేకల రమణ ఆ కుటుంబాన్ని సందర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపి మట్టి ఖర్చుల నిమిత్తం 3000 రూపాయలు ఆ కుటుంబానికి అందించడం జరిగింది.



# ప్రకాశం విద్యుత్ వలయ పనితీరుపై సమగ్ర సమీక్ష

### నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి- ఇంటి నుంచే కొత్త విద్యుత్ కనెక్షన్లకు దరఖాస్తు చేసుకోవాలని సూచన

**విజయవాడ/ఒంగోలు, జూలై 16 (ప్రజా సీమ)**

ప్రకాశం విద్యుత్ వలయ పనితీరుపై విద్యుత్ పంపిణీ సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పి. పుల్లారెడ్డి అధ్యక్షతన విజయవాడలోని ప్రధాన కార్యాలయం నుంచి దృశ్య మాధ్యమ సమావేశం ద్వారా సమగ్ర సమీక్ష నిర్వహించారు. సమావేశంలో విద్యుత్ సరఫరా నాణ్యత, వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం, ఆదాయ వసూళ్లు, విద్యుత్ నష్టాల తగ్గింపు, విద్యుత్ భద్రత, నిర్వహణ పనులు, వర్షాకాల అత్యవసర సన్నద్ధత, విద్యుత్ ఉపకేంద్రాలు, పంపిణీ వ్యవస్థ పనితీరుపై సవివరంగా చర్చించారు.ఈ సందర్భంగా శ్రీ పి. పుల్లారెడ్డి మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి నిర్ణీత గడువులో పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి సౌర గృహ ఉచిత విద్యుత్ పథకం, ప్రధానమంత్రి వ్యవసాయ సౌర విద్యుత్ పథకం, పునరుద్ధరించిన పంపిణీ రంగ సంస్కరణల పథకంతో పాటు విద్యుత్ ఉపకేంద్రాల పురోగతిని సమీక్షించి, నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.కొత్త విద్యుత్ సేవా కనెక్షన్ కోసం ఇకపై సేవా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, విద్యుత్ సంస్థ అధికారిక జాలస్థలం లేదా చరవాణి అనువర్తనం ద్వారా ఇంటి నుంచే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ప్రమాదాల




నివారణకు అన్ని భద్రతా చర్యలు కచ్చితంగా అమలు చేయాలని, విద్యుత్ లైన్లు, రూపాంతరకాలు, విద్యుత్ ఉపకేంద్రాల నిర్వహణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే ఆదాయ వసూళ్లను మెరుగుపరచడంతో పాటు విద్యుత్ చౌర్యాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్థిక విభాగం సంచాలకుడు ఎస్. వెంకటేశ్వర్లు, సాంకేతిక విభాగం సంచాలకుడు ఆవుల మురళీకృష్ణ యాదవ్, ప్రాజెక్టుల విభాగం సంచాలకుడు టీవీఎస్ఎన్ మూర్తి, ప్రకాశం విద్యుత్ వలయ ప్రధాన పర్యవేక్షక ఇంజినీరు కట్టా వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, సహాయ కార్యనిర్వాహక ఇంజినీర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.అవసరమైతే దీనిని మరింత పత్రికా శైలిలో సంక్షిప్తంగా కూడా రూపొందించగలను.

# ఇనాం భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం

### సీఎస్ సాయిప్రసాద్ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్ష

### రైతులకు మంత్రులు, ఉన్నతాధికారుల హామీ

**విజయవాడ, జూలై 16 (ప్రజా సీమ)**

దశాబ్దాలుగా రైతులు ఎదుర్కొంటున్న ఇనాం ఎస్టేట్ భూముల సమస్యల పరిష్కారంపై విజయవాడలోని సీఎస్ క్యాంప్ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, సీసీఎల్ఏ జయలక్ష్మి, బాపట్ల కలెక్టర్ వినోద్ కుమార్, ఒంగోలు కలెక్టర్ రాజబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్చూరు నియోజకవర్గంలోని ఏదుబాడు, చెన్నుబోట్ల అగ్రహారం, వలపర్ల, జంగమాహేశ్వరపురం, లక్కవరం , అద్దంకి నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో ఇనాం ,ఎస్టేట్ భూముల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. రైతుల డిమాండ్లపై సమగ్రంగా చర్చించారు.

రైతులకు పూర్తి హక్కులు కల్పిస్తాందశాబ్దాలుగా నలుగుతున్న ఇనాం భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు, రైతులకు పూర్తి హక్కులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని సమావేశంలో పాల్గొన్న మంత్రులు, అధికారులు స్పష్టం చేశారు. బాధిత రైతులకు అన్ని విధాలా న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



**ఎమ్మెల్యే ఏలూరి చొరవ**

ఇనాం ఎస్టేట్ భూముల సమస్యపై పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవ చూపుతూ, బాధిత రైతులను నేరుగా ఉన్నతాధికారులతో ముఖాముఖి చర్చలకు తీసుకువచ్చారు. సుదీర్ఘంగా జరిగిన ఈ చర్చల్లో మంత్రులు, ఎమ్మెల్యే, అధికారులు రైతుల సమస్యలను ఓపికగా విని, పరిష్కార మార్గాలపై చర్చించారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యకు ప్రస్తుత ప్రభుత్వం చొరవతో న్యాయమైన పరిష్కారం లభిస్తుందన్న విశ్వాసం రైతుల్లో వ్యక్తమైంది.

# టంగుటూరులో శనివారం భారీ ఉద్యోగ మేళా

### 470కు పైగా ఉద్యోగాలు.. పదో తరగతి నుంచి ఉన్నత విద్య వరకు అర్హులైన యువతకు అవకాశం

**ఒంగోలు, జూలై 16 (ప్రజా సీమ)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి సహకారంతో, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీ శనివారం ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గంలోని టంగుటూరు మండల అభివృద్ధి కార్యాలయ ప్రాంగణంలో భారీ ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారులు తెలిపారు.ఈ ఉద్యోగ మేళాలో ప్రముఖ ప్రైవేటు సంస్థలు పాల్గొని అభ్యర్థులను నేరుగా ఎంపిక చేయనున్నాయి. పదో తరగతి, ఇంటర్మీడియట్, పారిశ్రామిక శిక్షణ, డిప్లొమా, డిగ్రీ, స్నాతకోత్తర విద్యార్హత కలిగిన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు.ఉద్యోగాన్ని బట్టి నెలకు సుమారు రూ.11,500 నుంచి రూ.35,000 వరకు వేతనంతో పాటు, ప్రోత్సాహకాలు, ఉచిత భోజనం, వసతి వంటి సౌకర్యాలను కొన్ని సంస్థలు అందించనున్నాయి. మొత్తం 470కు పైగా ఖాళీలను భర్తీ చేయనున్నారు.అర్హులైన నిరుద్యోగ యువత తమ జీవన వివరాల పత్రం, విద్యార్హతల ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు పరిమాణం ఫోటోలు తదితర అవసరమైన పత్రాలతో ఈ నెల 18వ తేదీ ఉదయం ఉద్యోగ మేళాకు హాజరై అవకాశాన్ని సద్వినియోగం




చేసుకోవాలని అధికారులు కోరారు.మరిన్ని వివరాల కోసం జిల్లా నైపుణ్యాభివృద్ధి కార్యాలయాన్ని లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు.

# రాయలసీమకు లైఫ్‌లైన్ హంద్రీనీవా

### అదనపు జలాలే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ

### ఈనెల 19న కూడేరు మండలం చోళసముద్రం వద్ద హంద్రీనీవా పనులు పరిశీలన

### ప్రెస్‌మీట్‌లో ప్రకటించిన అనంత వెంకటరామిరెడ్డి, శైలజానాథ్, విశ్వేశ్వరరెడ్డి

**అనంతపురం, జూలై 16 (ప్రజా సీమ):**

కరువుకు నిలయంగా ఉన్న రాయలసీమకు హంద్రీనీవా ప్రాజెక్టు లైఫ్‌లైన్ అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. రాయలసీమకు అదనపు జలాలే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. ఇందులో భాగంగానే రాయలసీమ ఎత్తిపోతల పథకం, గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టుల సాధన టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటైందన్నారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో అనంతతో పాటు మాజీ మంత్రి శైలజానాథ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టుల స్థితిగతులను అన్ని జిల్లాల్లో ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ కమిటీలు అధ్యయనం చేసి అదనపు జలాల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 19వ తేదీన కూడేరు మండలం చోళసముద్రం వద్ద హంద్రీనీవా పనులను పరిశీలించనున్నట్లు తెలిపారు. వాస్తవానికి హంద్రీనీవా ద్వారా 6.25 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల జనాభాకు తాగునీరు అందాల్సి ఉందన్నారు. ఎన్టీఆర్ హయాంలో హంద్రీనీవాకు రూపకల్పన చేశారని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు 1996లో ఉరవకొండ వద్ద 40 టీఎంసీలకు శంకుస్థాపన చేశారన్నారు. ఆ తర్వాత 1999లో ఆత్మకూరు వద్ద 5 టీఎంసీలకు కుదించిన విషయాన్ని గుర్తు చేశారు. 2004 వరకు హంద్రీనీవా పనులు ముందుకు సాగలేదని, వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం అయ్యాక 2005లో 5 టీఎంసీల జీవో రద్దు చేసి 40 టీఎంసీల సామర్థ్యంతో పనులు శరవేగంగా చేపట్టారని తెలిపారు. దాని ఫలితంగానే 2012లో కృష్ణా జలాలు హంద్రీనీవా ద్వారా జీడిపల్లికి వచ్చాయని అన్నారు. చంద్రబాబు నిర్లక్ష్యం కారణంగానే నికర జలాలు లేకుండా మిగులు జలాలపై ఆధారపడాల్సిన పరిస్థితులు వచ్చాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.3850 కోట్లతో పనులు చేశామని గొప్పలు చెబుతున్నారని, కానీ అనుకున్న మేరకు నీళ్లు రాలేదన్నారు. ఓ వైపు తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలంలో 800 అడుగుల నుంచే నీళ్లు తరలిస్తుండడం వల్ల సీమ ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతోందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో హంద్రీనీవాను 6300 క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేసే పనులకు శ్రీకారం చుట్టి టెండర్లు కూడా పూర్తి చేశామన్నారు. ఆలోగా ఎన్నికలు వచ్చి ప్రభుత్వం మారడంతో మళ్లీ చంద్రబాబు 3850 క్యూసెక్కులకే హంద్రీనీవాను పరిమితం చేశారన్నారు. తక్కువ సమయంలోనే 51 టీఎంసీలు తెచ్చామని ప్రభుత్వం చెబుతున్నా వాస్తవ పరిస్థితి అలా లేదని తెలిపారు. నిజంగా 3850 క్యూసెక్కులు వచ్చి ఉంటే 170 రోజుల్లోనే 51 టీఎంసీలు వస్తాయని, మరి 242



రోజులు ఎందుకు పట్టిందని ప్రశ్నించారు. పైగా హంద్రీనీవా ప్రధాన కాలువను కుదించి బ్రాంచ్ కెనాళ్లను పెంచడం గతంలో ఎక్కడా జరగలేదని తెలిపారు. హంద్రీనీవా లైనింగ్ పనుల కారణంగా భూగర్భ జలాలు తగ్గిపోయినట్లు చెప్పారు. హంద్రీనీవా పనుల విషయంలో అంచనాలు పెరగడం తప్పితే ఫలితాలు ఆశించిన స్థాయిలో రావడం లేదన్నారు. ఈ క్రమంలోనే ఈనెల 19వ తేదీన హంద్రీనీవా పనులను కూడేరు మండలం చోళసముద్రం వద్ద పరిశీలించనున్నట్లు చెప్పారు. ఇదే తరహాలో గ్రేటర్ రాయలసీమ వ్యాప్తంగా అన్ని ప్రాజెక్టుల పరిశీలన ఉంటుందన్నారు. మాజీ మంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ తక్కువ సమయంలో ఎక్కువ నీటిని తీసుకురావడం వల్లే రాయలసీమకు మేలు జరుగుతుందన్నారు. హంద్రీనీవా కెపాసిటీని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ జిల్లా శ్రేయస్సు గురించి ఆలోచించాలని కోరారు. గ్రేటర్ రాయలసీమ నీటి ప్రాజెక్టులు, రాయలసీమ లిఫ్ట్ కోసం టాస్క్‌ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తామన్నారు. ఆల్మట్టి, అప్పర్ భద్ర, తెలంగాణలో అక్రమ ప్రాజెక్టుల కారణంగా రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. హంద్రీనీవా విషయంలో ఆదిలోనే గొంతునొక్కే ప్రయత్నాలను గతంలో చంద్రబాబు చేశారని, అందులో భాగంగానే 40 టీఎంసీల సామర్థ్యాన్ని 5 టీఎంసీలకు కుదించారని గుర్తు చేశారు. హంద్రీనీవా నీళ్లు కుప్పంకు వెళ్లకపోతే అసలు ఈ ప్రాజెక్టు గురించే చంద్రబాబు ఆలోచన చేసేవారు కాదన్నారు. ఈనెల 19వ తేదీన చోళసముద్రం సమీపంలో హంద్రీనీవా కాలువను పరిశీలించి ఆ ప్రాంత రైతులు, ప్రజల సమస్యలను తెలుసుకుంటామని చెప్పారు4

ప్రజాసీమ

## 23న జననాయగన్ రిలీజ్... పోస్టర్ విడుదల


తమిళనాడు ముఖ్యమంత్రి, కథానాయకుడు విజయ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఆఖరి చిత్రం 'జన నాయగన్'. ఈ ఏడాది సంక్రాంతికే థియేటర్లలో విడుదల కావాల్సిన ఈ చిత్రం సెన్సార్ సమస్య కారణంగా వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ చిత్రాన్ని ఈ నెల 23న ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నట్లు అధికారికంగా ప్రకటించింది చిత్ర బృందం. ఈ మేరకు ఇన్‌స్టాలో ఓ పోస్టర్ ని ఆవిష్కరించింది. 'అగ్ని పరీక్షలో నిలిచి.. కాలం మలిచిన రూపం.. పోరాటం ఎంత కఠినంగా ఉంటే.. విజయం అంత ఘనంగా ఉంటుంది' అనే వ్యాఖ్యల్ని జోడించింది. హెచ్. వినోద్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె.నారాయణ నిర్మించారు. పూజా హెగ్డే కథానాయిక. మమితా బైజు కీలకపాత్రలో నటించింది.



# నా ఫోటోలు తీయకండి ప్లీజ్: మౌనీరాయ్

బాలీవుడ్ నటి మౌనీరాయ్ ఇటీవల ముంబయిలో ఫొటోగ్రాఫర్లపై అసహనం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. రెస్టారంట్ నుంచి బయటకు వచ్చి కారు ఎక్కిన తర్వాత కూడా ఆమెను కారు అద్దంలో నుంచి కెమెరామెన్‌లు క్లిక్ చేశారు. దీంతో మౌనీరాయ్ వాళ్లను వారించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు విమర్శలు కురిపించారు. దీనిపై తాజాగా ఆమె వివరణ ఇస్తూ పోస్ట్ పెట్టారు. 'నాకు ఫొటోగ్రాఫర్లంటే చాలా గౌరవం ఉంది. కానీ, దయచేసి నన్ను ఫొటోలు తీయకండి. నేను చాలా రోజుల నుంచి మిమ్మల్ని పిలవడం లేదు. ఇకపై కూడా పిలవను. నాకోసం ఎప్పుడూ రాకండి. మీపై గౌరవంతోనే ఈ మాటలు చెబుతున్నా' అని నటి పేర్కొన్నారు. అయితే, కొద్దిసేపటికే ఆమె ఈ పోస్ట్‌ను డిలీట్ చేసినప్పటికీ.. ఆ స్క్రీన్‌షాట్‌లు వైరల్ అయ్యాయి. కొందరు ఆమెను ట్రోల్ చేస్తుండగా.. సెలబ్రిటీలకు కూడా వ్యక్తిగత గోప్యత ఉంటుందని మరికొందరు నెటిజన్లు నటికి మద్దతుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం మౌనీ రాయ్ 'విశ్వంభర'లో ఓ ప్రత్యేకపాటతో అలరించనున్నారు. ఇందులో చిరు సరసన స్పెషల్ సాంగ్ చేశారు. దీంతో పాటు భండార్కర్ దర్శకత్వంలో రాబోతున్న 'ది వైవ్స్' చిత్రంలో నటిస్తున్నారు.





## కష్టాలు లేనిది ఎవరికి? నటుడు 'శుభలేఖ' సుధాకర్

నటుడిగా పేరు సంపాదించుకున్న సుధాకర్ ఆర్థిక ఇబ్బందులు చూశానని వెల్లడిఆకలి బాధ తెలుసని వివరణ

**టీవీ సీరియల్స్ ఆదుకున్నాయని వ్యాఖ్య**

'శుభలేఖ' సుధాకర్ .. విభిన్నమైన పాత్రలకు కెరాఫ్ అడ్రెస్ గా కనిపిస్తారు. ఇటు సినిమాలలోను .. అటు సీరియల్స్ లోను ఎన్నో విలక్షణమైన పాత్రలను పోషించి మెప్పించినవారాయన. తాజాగా ' సుమన్ టీవీ'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన అనేక విషయాలను గురించి ప్రస్తావించారు. "మొదటి నుంచి కూడా నటన అంటే చాలా ఇష్టంగా ఉండేది. అదే నన్ను సినిమాల వైపుకు నడిపించింది. 'శివ' సినిమా తరువాత చాలా గ్యాప్ వచ్చింది. ఆ సమయంలో నేను చాలా ఇబ్బందిపడ్డాను. ఏం చేయాలో .. ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితి అది" అని అన్నారు."జీవితంలో కష్టాలు లేనివారంటూ ఎవరూ ఉండరు. ఎవరికి ఉండవలసిన కష్టాలు వారికి ఉంటూనే ఉంటాయి. అలా ఎన్నో కష్టాలను ఎదుర్కొని నిలబడ్డాను. అందువలన నాకు ఆకలి బాధ తెలుసు. ఎవరైనా ఆకలి అంటే.. సాయం చేయకుండా ఉండలేను. అలా ఎంతోమందికి సాయం చేసినవాడిని నేను. అయితే కొంతమంది దానిని అవకాశంగా తీసుకుంటున్నారని గ్రహించిన తరువాత, అవసరం ఏమిటనేది తెలుసుకున్న తరువాతనే సాయం చేయడం మొదలుపెట్టాను" అని చెప్పారు.

## మూడేళ్లుగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా

### నన్ను ధైర్యంగా నిలబెట్టింది నా భార్యనే: అఖిల్

మూడేళ్లుగా ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నానని.. తన భార్య జైనబ్ వెన్నంటే ఉండి ధైర్యాన్ని ఇచ్చిందన్నారు నటుడు అఖిల్. ఆయన ప్రధానపాత్రలో నటించిన 'లెనిన్' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గుంటూరులో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రబృందానికి కృతజ్ఞతలు చెప్పిన అఖిల్ తన కుటుంబం గురించి మాట్లాడారు. నేను జైనబ్‌ను ఇంట్లో బంగారు తల్లి అని పిలుస్తాను. మూడేళ్లుగా నేను బాధలో ఉన్నప్పుడు నా పక్కనే ఉంటూ నన్ను ఎంతో సపోర్ట్ చేసింది. నాకు గైడ్‌లా ఉంటూ ధైర్యాన్నిచ్చింది. ఇక, లెనిన్ విడుదలైన అనంతరం జరిగిన ఈవెంట్‌లో నేను నాన్నను హగ్ చేసుకున్నాను. అందులోనే నేను పదేళ్లుగా దాచుకున్న ఎమోషన్స్ అన్నీ బయటకు వచ్చాయి. ఇన్నేళ్లలో నాన్న నన్ను ఒక్కసారి కూడా తిట్టలేదు. నిరుత్సాహపర్చలేదు. నాకు సర్వస్వం ఆయనే. ఒక స్నేహితుడిలా ఈ జర్నీలో తోడుగా ఉన్నాడు. 'లెనిన్'ను తన భుజాలపై మోశాడు. అక్కినేని అభిమానులకు మంచి సినిమాను అందించాలనే తపనతో వర్క్ చేశాడు' అని అఖిల్ చెప్పారు. ఇక అభిమానుల గురించి మాట్లాడుతూ.. 'ఎన్నో జన్మల పుణ్యం చేస్తే ఇలాంటి అభిమానులు దొరుకుతారు. ఫ్యాన్స్ కోసం అయినా హిట్ కొట్టాలని మా ఆవిడతో ఎప్పుడూ చెప్పేవాడిని. నన్ను నమ్మిన ప్రేక్షక దేవుళ్లందరికీ ఒక్కటే మాట చెబుతున్నాను. నేనేం కాలర్ ఎగరేయను.. విజయం సాధించాం అని గర్వపడను. ఇప్పటి నుంచి నా కొత్త ప్రయాణం మొదలవుతోంది. నేను చేయాలనుకుంటున్న యుద్ధాన్ని ప్రశాంతంగా చేస్తానని అన్నారు.




## మహాప్రభు జగన్నాథ్ విడుదలపై స్టే

నేడు విచారించనున్న సుప్రీం కోర్టు

ఎలీ యానిమేషన్స్ సంస్థ నిర్మించిన మహాప్రభు జగన్నాథ్ చిత్రాన్ని శుక్రవారం రిలీజ్ చేయాల్సి ఉన్నది. కానీ ఆ ఫిల్మ్ రిలీజ్‌పై ఒడిశా హైకోర్టు స్టే విధించింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటీషన్లు దాఖలు అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆ పిటీషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు ఇవాళ వెల్లడించింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, వీ మోహనాతో కూడిన ధర్మాసనం ఈ కేసులో అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. తక్షణమే ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టాలని సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్ కోరారు. యానిమేషన్ ఫిల్మ్‌లో జగన్నాథుడి పాత్రను చిత్రీకరించిన విధానంపై న్యాయ సమీక్ష చేయాల్సిన అవసరం ఉందని ఒడిశా హైకోర్టు తన తీర్పులో చెప్పింది. మహేశ్ కుమార్ సాహూ దాఖలు చేసిన పిల్‌పై హైకోర్టు తాత్కాలిక ఆదేశాలు ఇస్తూ సినిమా రిలీజ్‌పై స్టే విధించింది. పిల్ దాఖలు చేసిన వారిలో పూరి ఆచార్య డాక్టర్ ప్రమోద్ కుమార్, ఉమాశంకర్ ఆచార్య కూడా ఉన్నారు. ఒడిశాలో చిత్ర ప్రదర్శన ఆపేయాలని, ఆ సినిమాకు సీబీఎఫ్‌సీ ఇచ్చిన సర్టిఫికేట్‌ను రద్దు చేయాలని కోరుతూ ఒడిశా కోర్టులో పిటీషన్ వేశారు. చిత్రంలో జగన్నాథుడి బాల్యం, డైలాగ్‌లు, సాహసాలు, యుద్ధ సన్నివేశాలు చూపించిన తీరును తప్పుపట్టారు. ఆ సన్నివేశాలన్నీ స్కంద పురాణం, బ్రహ్మ పురాణం, సనాతన ఆలయ సంప్రదాయాలకు వ్యతిరేకంగా ఉన్నట్లు పిటీషన్‌లో అభ్యంతరాలు తెలిపారు.

## ప్రభాస్ ఫౌజీ డిసెంబర్ 3న లాక్

### రిలీజ్ డేట్‌తో పాటు పోస్టర్ విడుదల

ప్రభాస్ హీరోగా వస్తోన్న ఫౌజీ రిలీజ్ డేట్ ఫిక్స్ అయ్యింది. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'ఫౌజీ' సినిమా కోసం ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా టీమ్ వారికి అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. ఈ చిత్ర విడుదల తేదీ ప్రకటించింది. డిసెంబర్ 3న 'ఫౌజీ' విడుదల కానున్నట్లు తెలుపుతూ ఓ కొత్త పోస్టర్ పంచుకుంది. 'అజ్ఞాతపర్వం ముగిసింది.. ఇక తిరుగుబాటు మొదలైంది..' అంటూ పంచుకున్న ఆ పోస్టర్‌లో '1932 నుంచి మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్నాడు' అని రాసి ఉన్న స్టాంప్ ఆకట్టుకుంటోంది. ఇందులో ప్రభాస్ మునుపెన్నడూ చూడని లుక్‌లో కన్పించాడు. యుద్ధంలో ఒంటి నిండా రక్తంతో, తుపాకీపై చేయి పెట్టి కూర్చొని ఉన్న పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచేలా ఉంది. ప్రభాస్‌కు జోడీగా ఇమాన్వి నటిస్తోంది. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం దీని షూటింగ్ చివరి దశలో ఉంది. 75 శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రంలో మరో మూడు యాక్షన్ ఘట్టాలతో పాటు కొన్ని కీలక సన్నివేశాలు తెరకెక్కించాల్సి ఉంది. ఇక ఈ సినిమా నుంచి త్వరలోనే ఓ లిరికల్ సాంగ్‌ను కూడా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. 'సీతారామం' తర్వాత ఫౌజీ కథను రాయడానికే సుమారు ఏడాదికి పైగా సమయం పట్టిందని గతంలో హను రాఘవపూడి తెలిపారు. ప్రేక్షకులు తప్పకుండా సర్‌ప్రైజ్ ఫీలవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.




Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma